www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
కరీంనగర్
శనివారం ○ 5-8-2017



వ్రతంలో పాల్గొన్న మహిళలు

వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

- మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు

20లో
-కరీంనగర్ కల్చరల్

వైద్య కళాశాల కోసం

ఆమ'రణం'



నాయకులతో మంతనాలు జరుపుతున్న పొన్నం

- నేడు పొన్నం నిరవధిక దీక్ష ప్రారంభం
- అనుమతివ్వని పోలీసులు
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న సీఎల్పీ నేత జానారెడ్డి
- కనుమరుగవుతున్నామనే కాంగ్రెస్ దీక్షలని మంత్రి ఈటల విమర్శ

6లో

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

- ఎండుతున్న పంటలు
- అడుగంటుతున్న భూగర్భజలాలు
- ఆందోళనలో అన్నదాతలు

ఖరీఫ్ ప్రారంభం.. వరుసగా వర్షాలు.. ఇంకేముంది.. అన్నదాతలు కోటి ఆశలతో సాగుకు సన్నద్ధమయ్యారు.. ఉత్సాహంగా విత్తనాలు వేశారు.. మొదట్లో మురిపించిన వరుణుడు ముఖం చాటేశాడు.. జిల్లాలో 15 రోజులుగా వర్షం కురవలేదు.. దీంతో అన్ని పంటలు వడలిపోయాయి.. వరి పరిస్థితి దారుణంగా మారింది.. నార్లు ముదురుతున్నా నాట్లు వేసే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 4.15 లక్షల హెక్టార్ల సాగు లక్ష్యానికిగాను లక్షా 55వేల హెక్టార్లలో వరిసాగు చేస్తారని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 63,463 హెక్టార్లలో మాత్రమే వరినాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో 16 మండలాలు ఉండగా నాలుగు మండలాల్లో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మండలాల్లో 20 నుంచి 46 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. జిల్లావ్యాప్తంగా జూన్ 1 నుంచి ఆగస్టు 4 వరకు సాధారణంగా 410.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 387.3 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. జిల్లాలో సగటున 6 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. వారం రోజుల్లో వర్షాలు కురువకపోతే వేసిన పంటలు కూడా ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్



రామడుగు మండలం వెలిచాలలో ఎండిపోయిన పొలం

మానకొండూర్‌లో బీడుగా మారిన పొలాలు

ఆశలు ఆవిరి



చొప్పదండిలో ఎండిపోయిన మొక్కజొన్న పంటను చూపుతున్న రైతు



కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

ఇసుక కాంట్రాక్టర్, లారీ యజమానులపై

కేసులెందుకు పెట్టలేదు..

- బాధితులను గొడ్డును బాదినట్లు బాదారు
- టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

-సుభాష్‌నగర్ 6లో

ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ

- 10న పోచంపాడులో సీఎం సభను విజయవంతం చేయాలి
- కరీంనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం
- పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

8లో
-కరీంనగర్ అర్బన్



గల్ఫ్ బాధితులకు అండగా ' గల్ఫ్ సెల్ '

● బీ రాజేశ్వర్‌రావు,
గల్ఫ్ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో గల్ఫ్ బాధితులకు న్యాయం చేసేందుకు పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల్ఫ్ సెల్‌ను ఏర్పాటు చేశామని జిల్లా గల్ఫ్‌సెల్ ఇన్‌ఛార్జి బీ రాజేశ్వర్‌రావు తెలిపారు. "జిల్లా ఏర్పడిన తర్వాత 27 గల్ఫ్ కేసులు నమోదు చేసి 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడంతో పాటు ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. గల్ఫ్ సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు పరిష్క రిస్తున్నాం. ఇటీవల దుబా య్ నుంచి ఓ బాధితుడు ఫోన్ చేసి ఏజెంట్ వల్ల మోసపోయి కష్టాలను అనుభవిస్తున్నట్లు తెలిపితను ఉండే ప్రాంతంతో పాటు వీడియోలు ఏజెంట్ అడ్రస్ పంపించాడు. దీంతో ఏజెం ట్లను రప్పించి దుబాయ్‌లో ఉన్న బాధితునికి న్యాయం చేయా లని ఆదేశించాం. జిల్లాతో పాటు గల్ఫ్‌లో ఏజెంట్ల చేతులో మోసపోయి కష్టాలుఅనుభవిస్తున్నవారు 9440795887కు ఫోన్ చేయడంతో పాటు వాట్సాప్‌కు మెస్సేజ్‌లు పంపిస్తే న్యాయం చేస్తాం" అని రాజేశ్వర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మోసాలపైఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

అధికారి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల్ఫ్ మోసాలను గుర్తించి, ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారి వివరాలు సేకరించి, ఏజెంట్ల వారీగా కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 27 గల్ఫ్ కేసులు నమోదు చేయడంతో పాటు 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడమే కాకుండా నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఐదుగురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి : బాధితులకు ఏవిధంగా న్యాయం జరుగుతోంది..?

అధికారి : గల్ఫ్ కేసులను గుర్తించిన ఎస్పీ విశ్వజిత్ కంపాటి గల్ఫ్ బాధితులకు న్యాయంచేయాలని ఆదేశాలతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో గల్ఫ్ సెల్ ఏర్పాటు చేశాం. ఈ జిల్లాతో పాటు గల్ఫ్‌కు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారికి కూడా న్యాయం చేస్తుంది. ఇటీవల దుబాయ్ దేశానికి వెళ్లి ఏజెంట్ చేతిలో మోసపోయి పనులు లేక అవస్థలు పడుతున్న ఓ వ్యక్తి గల్ఫ్ సెల్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సాప్ వీడియోలు, ఏజెంట్ అడ్రస్ పంపించడంతో ఏజెంట్‌ను రప్పించి కౌన్సెలింగ్ చే శాం. దుబాయ్‌లోని బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : ఎటువంటి సేవలు అందిస్తున్నారు...?

అధికారి : జీవనోపాధి కోసం లక్షల రూపాయలు ఏజెంట్లకు ఇచ్చి మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్‌లలో గానీ గల్ఫ్ సెల్‌లో గానీ ఫిర్యాదులు చేయమంటున్నాం. గల్ఫ్ ఏజెంట్‌లను రప్పించి వారు అందించే వీసాలపై ఎంక్వైరీ చేయడంతో పాటు గల్ఫ్‌లో ఉన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పంపిన వీసా ఒరిజినలా, నకిలీదా అని గుర్తిస్తున్నాం. ఇప్పటి వరకు 30 మంది బాధితులు గల్ఫ్ వెళ్లేందుకు ఏజెంట్లను సంప్రదించడంతో పాటు వారు ఇచ్చిన వీసాలను మాకు ఇవ్వడంతో పరిశీలించాం. అందులో నకిలీ వీసాలను గుర్తించి ఏజెంట్లపై కేసులు కూడా నమోదు చేశాం.

దీపం సిలిండర్లు ఇలా పొందవచ్చు...



మీకోసం

సిరిసిల్ల రూరల్ : ఇంటింటా గ్యాస్ పొయ్యి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'దీపం' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో కనెక్షన్లను ఇకనుంచి లబ్ధిదారులు సులభంగా పొందవచ్చు. దీపం పథకం కింద లబ్ధిదారుల ఎంపిక గతంతో కష్టంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధన లను సడలించడంతో సులభంగా మారిపోయింది. గతంలో గ్రామాల్లో గ్రామసభలు పెట్టి మండల పరిషత్ అధి కారులు లబ్ధిదారులను ఎంపిక చేసేవారు. ఈ ఎంపికలో అవకతవకలు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా దీపం పథకం కోసం కొన్ని మార్పులు చేసింది. రెవెన్యూ, పౌర సరఫరాలశాఖ లకు అనుసంధానం చేసింది. దీపం పథకానికి అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారాలతో రెవెన్యూ కార్యాల యంలో దరఖాస్తులు చేసుకోవాలి. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.



లబ్ధిదారులు అందించాల్సినవి..

దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందాల్సిన ప్రజలు సమీపంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోగాని, మున్సిపల్ ఆఫీసులోగానీ.., గ్యాస్ ఏజెన్సీ దగ్గర కానీ దరఖాస్తులను ఉచితంగా పొందవచ్చు.. పూర్తి చేసిన దరఖాస్తులను ఆధార్‌కార్డు , రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో జతచేసి మండల తహశీల్దార్ కు గానీ, మున్సిపల్ కార్యాల యంలో కానీ దరఖాస్తులను అందజేయాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సర్వేలు చేపట్టి అర్హులకు దీపం పథకాన్ని వర్తింప చేస్తారు. ఆ తర్వాత అధికారులే ఆన్‌లైన్‌లో నమోదు చేసి మంజూరు చేసి అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.



అదనంగా సిలిండర్ కావాలంటే 1400

దీపం పథకం కింద సిలిండర్ పొందిన లబ్ధిదారులు అదనంగా సిలిండర్ కావాలంటే మరో పథకంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.1400 కడితే దీపం లబ్ధిదారు లకు అదనంగా మరో సిలిం డర్‌ను పొందవచ్చు. సింగిల్ సిలెండర్‌తో ఈ పథకం కావాల నుకునే వారు రూ.2 వేలు కడితే ఒక సిలిండర్ తో పాటు గ్యాస్ స్టవ్‌తో పాటు దాని అనుబంధ సామానును అధికారులు అందజేస్తారు.



దరఖాస్తులు చేసుకోవచ్చు

- సీ పద్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి

దీపం పథకం కోసం అర్హులైన లబ్ధిదారులు రెవెన్యూ, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి. సర్వే చేసి వెంటనే అర్హులు గా ప్రకటించి సిలెండర్లను అందిస్తాం. గతంలోకంటే ఈసారి సిలెండర్ల మంజూరును పెంచాం. మంజూరైన లబ్ధిదారుడు రూ.2 వేలు చెల్లిస్తే నిండు సిలెండర్‌తోపాటు సామగ్రిని అందజేస్తాం.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీతో స్థానికులకు నష్టం

● దుమాల రాంనాథ్‌రెడ్డి, టీటీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు



ఉద్యోగి వాయిస్

సిరిసిల్ల టౌన్ :ఉద్యోగ వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న మూడంచెల విధానానికి బదులుగా రాష్ట్ర, జిల్లాస్థాయిలో రెండంచెల విధానమే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖాధిపతుల అభిప్రాయాలు సేకరించాలి. రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీ విషయంతో దీనివల్ల స్థానికులు నష్టపోయే ప్రమాదం ఉంది. జోనల్ వ్యవస్థను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం మరింత లోతుగా అధ్యయనం చేయాలి. రాష్ట్రపతి ఉత్తర్వులతో ముడిపడి ఉన్న అంశం కావడంతో కేంద్రానికి డ్రాఫ్ట్‌ను పంపించే ముందు మరింత అప్రమ త్తంగా వ్యవహరించాలి. రాష్ట్రస్థాయి ఉద్యోగుల భర్తీకి లోకల్ రిజర్వేషన్ ఉండకపోవడంతో మొత్తం ఓపెన్ కోటాగానే పరిగణిస్తారు. తెలం గాణ ప్రభుత్వం ఇప్పుడు జోనల్‌స్థాయిని తొలగించి ఉద్యోగులకు జిల్లా, రాష్ట్రస్థాయి కేడరీ పోస్టులుగా పునర్ వ్యవస్థీకరించే పని పె ట్టుకుంది. రాష్ట్రంలో రెండే కేడర్‌లు ఉండడంతో కీలకమైన పో స్టులకు లోకల్ రిజర్వేషన్ వర్తించకుండా పోతోంది. తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా మార్గదర్శకాలు పొందు పరిచిన తర్వాతే జోనల్ వ్యవస్థపై తదుపరి చర్యలు తీసుకోవాలి.

బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై
నిషేధాజ్ఞలు కొనసాగింపు

● పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం: సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత, రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈ నెల 17వరకు కొనసాగుతాయని తెలిపారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలననుసరించి నిషేధాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

డీజేలపై నిషేధాజ్ఞలు పొడిగింపు...

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. చిన్న పిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్‌ల వినియోగంపై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లు వినియోగించాలో పరిమితులున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17 వరకు నిషేధ్నాలు కొనసాగుతాయన్నారు. నేటి నుండి నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నామని పేర్కొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

కరీంనగర్ క్రైం: కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని, ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని తెలిపారు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదని, మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 28 వరకు వర్తిస్తాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సీఎం బహిరంగ సభకు రైతులు తరలిరావాలి

● కాంగ్రెస్‌కు అభివృద్ధి ధ్యాస లేదు ● రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

టవర్‌సర్కిల్: సీఎం కేసీఆర్ ఈ నెల 10న పోచంపాడు వద్ద నిర్వహించే బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని మినీ పద్మనాయక కల్యాణ మండపంలో కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో కాలువల మీద అడ్డగోడలు కట్టి 89 కోట్ల రూపాయలు దోచుకున్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 200 కోట్ల రూపాయల నిధులతో కాలువలను మరమ్మతులు చేసి 5 వేల క్యూసెక్కుల నీళ్లను నల్లగొండకు తరలించామన్నారు. మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను 2018 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో 24 గంటలు పనులు చేపిస్తున్నామన్నారు. ఎస్ఆర్ఎస్‌పి నుంచి కాలువల ద్వారా జిల్లాలో ఒక్క ఎకరం బీడు భూమి లేకుండా నీళ్లు అందించేందుకు 700 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని, దీంతో కాల్వశ్రీరాంపూర్, రామగుండం, ఓదెల, హుస్నాబాద్, మానకొండూర్ ఖమండలాల రైతుల పంటలకు నీరందుతుందన్నారు. 2007లో వైఎస్ఆర్ మిడ్ మానేరు పనులు ప్రారంభించి 10 సంవత్సరాల్లో 30 శాతం వరకు పూర్తి చేశారని, టీఆర్ఎస్ ప్రభుత్వం 3 సంవత్సరాల్లో 100 శాతం పనులు పూర్తి చేశామన్నారు. పోచంపాడు ప్రాణప్రదాయినిగా మారనుందన్నారు. అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ 119 కేసులు వేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లను ఆధునీకరించేందుకు 14 కోట్ల రూపాయలు, పాఠశాలల అభివృద్ధికి 60 కోట్ల రూ పాయల నిధులు కేటాయించామన్నారు.

'కాంగ్రెస్‌వారు సంస్కార హీనులు'

రాష్ట్రంలో 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అభినందించడం పోయి... ప్రభుత్వంపై విమర్శలు కురిపిస్తున్న కాంగ్రెస్‌వాళ్లు సంస్కార హీనులని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ విమర్శించారు. సీఎం కిరణ్ కుమార్ జిల్లా మెడికల్ కళాశాలను రద్దు చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులకు దీక్షలు గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటన యాధృచ్ఛికంగా జరిగిందని, దీనికి చింతిస్తున్నామన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను తీసుకువచ్చి మొసలి కన్నీరు కార్పించడం సరైంది కాదన్నారు. మీరాకుమార్ స్పీకర్‌గా ఉన్నప్పుడు ఢిల్లీలో తెలంగాణ బిడ్డ యాదగిరి చెట్టుకు ఉరి వేసుకుంటే కనీసం చూడలేదన్నారు. సీఎం కేసీఆర్ పోచంపాడులో చేపడుతున్న బహిరంగసభ జనసంద్రం కావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, కరీంనగర్, మంథని, పెద్దపల్లి శాసనసభ్యులు గంగుల కమలాకర్, పుట్ట మధు, దాసరి మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 10న జరిగే నీటి యజ్ఞంలో రైతులు భారీగా తరలివచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం టీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు మంత్రికి రాఖీలు కట్టారు.

ఈ సమావేశంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, గ్రంథాలయాల చైర్మన్లు ఏనుగు రవీందర్ రెడ్డి, రఘువీర్‌సింగ్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, నాయకులు జీవీ రామకృష్ణారావు, ఆర్ రాజిరెడ్డి, మూల విజయారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

పోలీసుల పహారాలో నడుస్తున్న ప్రభుత్వం: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



దీక్షా శిబిరం వద్ద అభివాదం చేస్తున్న అఖిల పక్ష నాయకులు


సుభాష్‌నగర్: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. నేరెళ్ల ఘటనపై న్యాయ విచారణ చేయాలని కోరుతూ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో అరెస్టయిన వారిలో దళితులు ఉన్నట్లు ముందుగా తెలియదని అనడం సరైంది కాదన్నారు. టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితున్ని చేస్తానని చెప్పి నాటి నుంచి మూడెకరాల భూమి, డబుల్‌బెడ్రూములంటూ నేటి వరకు మోసం చేస్తోందన్నారు. పోలీసులకు వాహనాలు, వేతనాల పెంపుతో పాటు అన్ని సౌకర్యాలు సమకూర్చి వారితో ప్రభుత్వాన్ని నడిపించాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. పోలీసు పహారాతో ఎన్ని రోజులు ప్రభుత్వాన్ని నడిపిస్తారని ప్రశ్నించారు. ఇసుకపై 4 వందల కోట్లు ఆదాయం వచ్చిందని చెబుతున్న ముఖ్యమంత్రికి 4 వేల కోట్ల ప్రకృతి సంపద కోల్పోయిన విషయం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నేరెళ్ళ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

'ఎస్పీ, పోలీసులను సస్పెండ్ చేసేంత వరకు విశ్రమించేది లేదు'

నేరెళ్ల ఘటనలో జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసులందరిని సస్పెండ్ చేసేంత వరకు విశ్రమించేది లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచానికి తెలిసిన నేరెళ్ల ఘటన ముఖ్యమంత్రికి తెలియక పోవడం దురదృష్టకరమన్నారు. దళితుల పట్ల వ్యంగ్యంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. వాస్తవాలను మరిచి మీడియా కవరేజ్ చేస్తారన్న భయంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారని విమర్శించారు. రాజకీయ జెండాలు పక్కనపెట్టి న్యాయం జరిగేంత వరకు ఐక్యంగా ఉద్యమించి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలన్నారు. అనంతరం మాజీ విప్ ఆరెపల్లి మోహన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ పభ్యులు కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ సంఘటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించక పోవడం వల్లనే రిలే దీక్ష చేపట్టినట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్‌కు దమ్ముధర్యం ఉంటే నేరేళ్లకు వచ్చి చిత్ర హింసలకు గురిచేసింది లేనిది తెల్సుకోవాలన్నారు. నేరం రుజువైతే కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. దీక్ష చేస్తున్న వారికి వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నగేష్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుడు బండ సురేందర్ రెడ్డి, స్టూడెంట్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి సంఘీబావం తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి మహేష్, వైసీపీ నాయకురాలు బోగే పద్మ, బొంకూరి సురేందర్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నర్సయ్య నియామకం

● నేడు నియామక పత్రాన్ని అందించనున్న డీఈఓ



నర్సయ్య

కరీంనగర్ స్పోర్ట్స్: పాఠశాలల క్రీడా సమాఖ్య కరీంనగర్ జిల్లా నూతన కార్యదర్శిగా పీడీ నర్సయ్యను డీఈఓ నియమించారు. ఈ మేరకు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశాన్ని డీఈఓ శనివారం ఉదయం నిర్వహించి ఈ సమావేశంలో నర్సయ్యకు నియామక పత్రాన్ని అందించనున్నారు. ఈ సంవత్సరం ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా వీణవంక జడ్పీహెచ్ఎస్ పీడీ రాజనర్సును డీఈఓ నియమించగా అనివార్య కారణాల వల్ల రాజనర్సు తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎవరు? అంటూ ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం వచ్చింది. ఈ కథనానికి స్పందించిన డీఈఓ జిల్లాలో రెండవ సీనియర్ పీడీ (ఎస్ఎ)గా ఉన్న గంగాధర జడ్పీహెచ్ఎస్ పీడీ నర్సయ్యను శుక్రవారం ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా నియమించారు. నియామక పత్రాన్ని జిల్లా సమావేశంలోనే స్వీకరిస్తానని నర్సయ్య డీఈఓకు తెలుపడంతో శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి పీఈటీ, పీడల సమావేశాన్ని డీఈఓ ఏర్పాటు చేశారు.

అనుమానాస్పద స్థితిలో కూలీ మృతి

మానకొండూర్: అనుమానాస్పద స్థితిలో శుక్రవారం ఓ కూలీ మృతి చెందాడు. మెదక్ జిల్లా పామడ గ్రామానికి చెందిన పాపయ్య (45) అనే కూలీ గత కొంత కాలంగా కరీంనగర్‌లో ఉంటూ కూలీ పనులు చేస్తుకుంటున్నాడని సహచరులు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మానకొండూర్‌లోని రైసుమిల్లులో ఊకను లారీలో నింపడానికి సహచర కూలీలతో పనికి వచ్చినట్లు తెలిపారు. ఊకను నింపుతున్న సమయంలో ఒకేసారి చెమటలు వచ్చి స్పృహ కోల్పోయి లారీలో మృతి చెందాడని తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహాన్ని తరలించి లారీని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు.

ఎమ్మెల్యే 'గంగుల'కు హెల్మెట్ బహూకరణ

కరీంనగర్ టౌన్: నిజామాబాద్ ఎంపీ కవిత రాఖీపౌర్ణమి సందర్భంగా సోదరులకు రాఖీతోపాటు ద్విచక్రవాహనం నడిపే సమయంలో ప్రాణరక్షణకు హెల్మెట్ ధరించాలంటూ హెల్మెట్ బహూకరించాలంటూ సిస్టర్ 4 చేంజ్ కార్యక్రమంతో ఇచ్చిన పిలుపునకు శ్రీసేవా మార్గ్ సభ్యులు స్పందించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను శుక్రవారం కలిసి రాఖీ కట్టి హెల్మెట్‌ను బహూకరించారు. బైక్‌నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, అది రక్షణగా ఉంటుందంటూ వారు ఈసందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైక్ నడపాలన్నారు.

ఔషధ మొక్కల పెంపకం ఆరోగ్యదాయకం

కరీంనగర్ స్పోర్ట్స్: మన భారతీయ సంస్కృతిలో ఆయుర్వేదానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఇంటా ఔషద మొక్కలు పెంచుకోవడం ఆరోగ్యదాయకమని కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి వి ఆంజనేయులు అన్నారు. పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్టు, యువభారత్, మహిళా పతంజలి యోగా సమితిల ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాచౌక్ వద్ద శుక్రవారం ప్రజలకు ఔషధ మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి స్వీట్లు, శీతల పానీయాలు అందజేశారు. పతంజలి సంస్థల అధినేత ఆచార్య బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించే జడిబుడి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిచారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి చెట్టూ ఒక ఔషధ గుణం కలిగి ఉందని, ఔషధ మొక్కల సాగు ఆర్థిక వనరులను సమకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువభారత్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రమేశ్, పతంజలి యోగా సమితి సంయుక్త కార్యదర్శి కొండ లక్ష్మన్‌బాబు, భారత్ స్వాభిమాన్ కోశాధికారి పాత కాశీనాథం, బాధ్యులు బూర్ల లక్ష్మినారాయణ, బ్రహ్మానందం, వెగ్గళం సత్యనారాయణ, మహిళా పతంజలి యోగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు గందె కల్పన, మాధవి, అర్చన, యోగా సాధకులు పాల్గొన్నారు.



మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆంజనేయులు

స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

శాతవాహన యూనివర్సిటీ: మెడికల్ ఇంజనీరింగ్ ఇతర ఫౌండేషన్ కోర్సులలో శిక్షణ కోసం ఆకాశ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ నిర్వహించే ఆకాశ్ నేషనల్ ట్యాలెంట్ హంట్ పరీక్ష (ఏఎన్‌టీహెచ్‌ఈ-2017)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ దేవేందర్ కుమార్ తెలిపారు. స్థానిక ఆకాస్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9, 10వ తరగతి చదవుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ పరీక్షను అక్టోబర్ 29న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. 300 రూపాయల ప్రవేశ రుసుముతో అక్టోబర్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. సమావేశంలో ఆకాడమిక్ హెడ్ రాజశేఖర్, బ్రాంచి మేనేజర్ సార్ధన్ జైన్ పాల్గొన్నారు.

వింధ్యావ్యాలీలో ముందస్తు రాఖీ సంబరాలు



రాఖీలు కడుతున్న విద్యార్థులు

కరీంనగర్ కల్చరల్: స్థానిక మెహర్‌నగర్‌లోని వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాఖీ సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులందరు విద్యార్థులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ జాయిస్ ఆనంద్, ఇంచార్జి జి ప్రశాంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గోజుర్యూకు పతకాలు

కరీంనగర్ స్పోర్ట్స్: కోల్‌కత్తాలోని నేతాజి ఇండోర్ స్టేడియంలో జరిగిన 3వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో కరీంనగర్ గోజుర్యూ కరాటే డో అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారని అకాడమీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సురభి వేణుగోపాల్ తెలిపారు. 3 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 10 బ్రాంజి మెడల్స్ సాధించారన్నారు. కుమిటే (ఫైటింగ్) అంశంలో టి శివాని (గోల్డ్ మెడల్), ఎన్ సాయి అరుణ్ (గోల్డ్ మెడల్), వి శ్రీనాథ్‌రావు (గోల్డ్‌మెడల్), సిహెచ్ భార్గవి, టి వరుణ్ కోటిగౌడ్‌లు (సిల్వర్ మెడల్స్),, కటా అంశంలో కె శ్రీనాథ్, ఎం శ్రీనిత, టి శృతి, కె సాయి వెంకట్ (బ్రాంజ్ మెడల్స్), జె ఆశ్రిత, వి మౌనిక, జి శివకుమార్, డి సాయి ఆదిత్య, డి సాయితేజ, ఎం మహేశ్‌లు కుమిటే (ఫైటింగ్) అంశంలో బ్రాంజ్ మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ పోటీలకు టీం కోచ్‌లుగా ఎస్ అర్జున్, ఎస్ అన్వేష్, ఎస్ వినేష్‌లు వ్యవహరించారు.

యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్టు)గా విధులు నిర్వహిస్తున్న ఎం అర్జున్‌గౌడ్‌కు కుప్పం ద్రావిడ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ' కాస్ట్ ఎస్టిమేషన్ ఫర్ అస్యూర్‌మెంట్ ఇన్ వెబ్ అప్లికేషన్ యూసింగ్ అండ్ మెథడ్ అనే అంశంపై ప్రొఫెసర్ టీవీ పూర్ణచందర్ రావు అధ్వర్యంలో నిర్వహించిన పరిశోధన (పీహెచ్‌డీ)కు గాను ఆయనకు గౌరవ డాక్టరేట్ దక్కింది. ఆయన పలువురు అభినందించారు.

'రాఖీతో పాటు హెల్మెట్ ఇవ్వాలి'

సుభాష్‌నగర్: రాఖీ పండుగ రోజు సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి హెల్మట్ అందజేయాలని శ్రీ సేవా మార్గ్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు మునిపల్లి ఫనిత పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, రసమయి బాలకిషన్, ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణలకు నగరంలోని వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలతో రాఖీ కట్టించి హెల్మట్‌ను అందజేశారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

గణేశ్‌నగర్: సీఎం కేసీఆర్ ప్రజా సంఘాలపై, కమ్యూనిస్టుల పైన చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ మాస్‌ఫోరం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను శుక్రవారం తెలంగాణ చౌక్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాస్ ఫోరం జిల్లా నాయకులు వర్ణ వెంకటరెడ్డి మాట్లాడారు. సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుడికందుల సత్యం, ఎస్‌సంపత్, వి రవికుమార్, బండారి శేఖర్, మైనార్టీ నాయకులు వసీం అహ్మద్, బాబుబాయ్, ముగ్దుం ఆలీ, అబ్దుల్లా, జెవి రమణారెడ్డి, టి సురేష్, ఈ రమేశ్, పున్నం రవి, తాళ్ల కిషన్, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులున్నారు.



కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హఠయోగ ప్రదీపిక పుస్తక పరిచయ సభ

కరీంనగర్ కల్చరల్: సమైక్య సాహితీ ఆధ్వర్యంలో శుక్రవారం భగవతి పాఠశాలలో పీవీ నరసింహారావు లైఫ్‌టైమ్ అవార్డు గ్రహీత, యోగాచార్యుడు సంపత్‌కుమార్ అనువాద గ్రంథం హఠయోగ ప్రదీపిక పుస్తక పరిచయ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సినారె పురస్కార కమిటీ కన్వీనర్, బీజేపీ నేత డాక్టర్ ఎడవెల్లి విజయేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సాహితీ గౌతమి కార్యదర్శి, జాతీయ సాహిత్య పరిషత్ బాధ్యుడు గాజుల రవీందర్ పుస్తక పరిచయం చేశారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, తెరసం అధ్యక్షుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ, ప్రముఖ వ్యాఖ్యాత కేవీస్ అనంతాచార్య, భగవతి విద్యాసంస్థల చైర్మన్ బి రమణారావు, రచయిత సంపత్‌కుమార్‌లు మాట్లాడారు. సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

పొన్నం దీక్ష రాజకీయ డ్రామా

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రవీందర్‌రెడ్డి, నాయకులు

గణేశ్‌నగర్: మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కరీంనగర్ జిల్లాకు మెడికల్ కాలేజీ వద్దని గతంలో రద్దు చేస్తే అప్పుడు మాట్లాడని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఇప్పుడు దీక్ష అని రాజకీయ డ్రామా చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ తెలంగాణచౌక్‌లో 'పొన్నం దీక్ష ఒక రాజకీయ డ్రామా' పోస్టర్‌ను రవీందర్ రెడ్డితోపాటు బంజారాభేరి జిల్లా అధ్యక్షుడు బి తిరుపతినాయక్, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ మధుసూధన్‌రెడ్డి, ఎండి ఫహద్, నేతికుంట హరీష్, బండ వేణుయాదవ్, నర్సింహనాయక్, పెంచాల చేతన్, రాజశేఖర్, మణిదీప్, రమేశ్, శేఖర్ బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్

- మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్: పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సయ్యద్ ఇష్తకార్ అహ్మద్‌ను శుక్రవారం, మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అహ్మద్‌హుస్సేన్ కలిసి పరామర్శించారు.

'స్కూల్ అసిస్టెంట్లను జిల్లా సైన్స్ అధికారిగా నియమించాలి '

కరీంనగర్ టౌన్: జిల్లా సైన్స్ అధికారి నియామకంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబటి వేణుకుమార్, వీరమల్ల వెంకటరమణరావులు కోరారు. శుక్రవారం వారు డీఈవో రాజీవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

రేపు నారాయణశర్మ పుస్తకాల ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్: ప్రముఖ సాహిత్య విమర్శకుడు ఎం నారాయణశర్మ రచించిన సాధారణ, వ్యక్తీకరణ అనే విమర్శనాత్మక వ్యాస సంపుటులను ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఫిలింభవన్‌లో ఆవిష్కరించనున్నట్లు సాహితీ సోపతి సమన్వయకర్తలు కూకట్ల తిరుపతి, సీవీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీ సోపతి ఆధ్వర్యంలో జరిగే ఈ సభలో ఆవిష్కరణ, అంకితోత్సవం ఉంటుందని తెలిపారు.

విద్యుత్ సంఘాల ఎన్నికల వాయిదాపై 1104 యూనియన్ నిరసన

గణేశ్‌నగర్: విద్యుత్ కార్మిక సంఘాలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎన్నికలు వచ్చాయని ఆనంద పడే లోపే దానిని లేబర్ కమిషనర్ హైదరాబాద్ వాయిదా వేయడాన్ని నిరసిస్తూ 1104 యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ శాఖలోని ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ జోనల్ అధ్యక్షుడు సాన జయకర్ మాట్లాడుతూ ఓడిపోతామన్న భయంతో కొన్ని సంఘాలు ఎన్నికలు వాయిదా వేయించాయన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తున్నామని ఆర్డర్స్ అందజేసిన తరువాత కోర్టు స్టే రావడం కార్మికుల జీవితాలతో ఆడుకోవటమేనన్నారు. 1104 రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌బాబు, నరసింహరావు, ఆకుల వీరయ్య, నరేందర్‌రావు, శ్రీనివాస్, సిహెచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న 1104 యూనియన్ నాయకులు

ఆంధ్రజ్యోతి
4*
హుజూరాబాద్
శనివారం 5 ఆగస్టు 2017
హుజూరాబాద్ । జమ్మికుంట । ఇల్లందకుంట । వీణవంక । సైదాపూర్

అడిగేవారు లేరని..

- 11ఎకరాల భూమి లాక్కొని బయటకు గెంటివేత
- జమ్మికుంటలో గుడిసె వేసుకొని వృద్ధ దంపతుల జీవనం
- అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం...


దీనంగా చూస్తున్న వృద్ధ దంపతులు

జమ్మికుంట: ఆ వృద్ధ దంపతులకు సంతానం లేదు. చేరదీయాల్సిన సమీప బంధువులు ఆస్తిపై కన్నేశారు. అడిగే వారు లేకపోవడంతో 11ఎకరాల భూమి లాక్కొని బయటకు గెంటేశారు. ఇటు వైపు వస్తే చంపేస్తామంటూ బెదిరింపులకు గురి చేయడంతో, 30ఏళ్లుగా జమ్మికుంట పట్టణంలో గుడిసె వేసుకొని జీవిస్తున్నారు ఆ వృద్ధ దంపతులు. అప్పటి నుంచి తమ భూమి దక్కించుకునేందుకు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మంచం పట్టడంతో వారి దయనీయమైన పరిస్థితి చూసి స్థానికులు చలించిపోతున్నారు. జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన నాయినేని రాజేశ్వర్‌రావు-రాధమ్మలు దంపతులు. వీరికి సంతానం లేదు. అతనికి వారసత్వంగా వచ్చిన 14ఎకరాల భూమి సాగు చేస్తూ దర్జాగా బతికేవారు. అవసరం నిమి త్తం మూడెకరాలు ఇతరులకు విక్రయించగా, మిగిలిన 11ఎకరాల్లో సాగు చేస్తూ జీవనం కొనసాగించేవారు. సమీప బంధువులు భూమిపై కన్నేశారు. ఎలాగైనా భూమి లాక్కోవాలనే దురుద్దేశ్యంతో మేనల్లుడితో సహా కొంత మంది బంధువులు కలిసి ఆ వృద్ధ దంపతులను కొట్టి గ్రామం నుంచి గెంటేశారు. ఇటు వైపు రావద్దంటూ హుకుం జారీ చేశారు. కట్టు బట్టలతో 30ఏళ్ల క్రితం జమ్మికుంటకు వ చ్చారు. అప్పటి నుంచి పూరి గుడిసెలో జీవిస్తున్నారు. రాధమ్మ కూలీ పని చేసేది.

ప్రస్తుతం ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంటి వద్దనే ఉంటోంది. భర్త రాజేశ్వర్‌రావు మంచం పట్టాడు. ఒక పూట తింటూ మరో పూట పస్తులుంటున్నారు. వారి దీన స్థితిని చూసి స్థానికులు చలించి పోతున్నారు.

● జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు

ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో చివరకు జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి మొర పెట్టుకున్నారు. విచారణకు ఆదేశించిన కింది స్థాయి అధికారులు మాత్రం వృద్ధులను ఖాతర్ చేయకుండా, కనీసం విచారణకు వచ్చిన సమచారం కూడా వారికి అందించకపోవడం బాధాకరం. వృద్ధ దంపతులకు అండగా, స్థానికులు సుమారు 20మంది వరకు పలుమార్లు గ్రామానికి వెళ్లి భూమి లాక్కొన్న వారిని ప్రశ్నించిన వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. ప్రభుత్వం స్పందించి వృద్ధ దంపతులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● ఆస్తి లాక్కొని పట్టించుకోరా..
వార్డ్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్



వృద్ధులకు చెందిన 11ఎకరాల వ్యవసాయ భూమిని బంధువులు లాక్కోవడం అత్యంత బాధాకరం. వారి ప్రమేయం లేకుండానే అక్రమంగా పట్టా చేసుకున్నారు. ఈ విషయంపై అధికారులకు పలు మార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోకపోవడం దారుణం. వారి పరిస్థితి చూస్తే కళ్ల వెంబడి నీళ్లు వస్తున్నాయి. తిండి కూడా తినకుండా పస్తులు ఉంటున్నారు. కనీసం లాక్కొన్న భూమి ఇవ్వకున్న వృద్ధులకు అండగా అయినా ఉండాలి.

● వృద్ధ దంపతులను ఆదుకోవాలి
కౌడగాని త్రివేణి, స్థానికురాలు



నాఅన్న వారెవరు లేరనే ధీమాతోనే వృద్ధుల వద్ద నుంచి లక్షల విలువ చేసే భూమి లాక్కొన్నారు. వృద్ధులకు తెలియకుండానే అడ్డదారిలో పట్టా చేసుకున్నారు. స్థానికులం అంతా కలిసి గ్రామానికి వెళ్లి పొలం కూడా చూసి వచ్చాం. అంత ఆస్తి ఉండి కూడా దుర్భరమైన జీవితం గడపుతున్నారు. పైసలిచ్చే వాళ్లకు మాత్రమే అధికారులు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.

అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ దీక్షలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండాల్‌రెడ్డి


మాట్లాడుతున్న కొండాల్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు కాంగ్రెస్ నాయకులు దీక్షలు చేస్తున్నారని హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి 2018 లోపు సాగు నీరందించే ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వ ధ్యేయమని, ఎత్తిపోతల పథకం ప్రారంభించి లోయర్ మానేరు డ్యాం ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే సీఎం కేసీఆర్, మంత్రి ఈటల రాజేందర్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో నాయకులు అయిలయ్య, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, రమణారెడ్డి, ప్రభాకర్, మైఖేల్, తిరుపతి, మధుకర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలి

వైభవంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన


బోనాలతో వస్తున్న మహిళలు

సైదాపూర్: ప్రతి ఒ క్కరూ భక్తిభావంతో ఉంటేనే మనస్సు ప్ర శాంతంగా ఉంటుదని జడ్పీటీసీ బిల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రావణ శుక్రవార పర్వదినాన్ని పురస్కరించు కొని మండలంలోని వెన్నంపెల్లి గ్రామంలో గుంటి(పంబాల) పెద్ద రామయ్య-లక్ష్మీదేవి, బోంది లింగయ్య-కనుకవ్వల జ్ఞాపకార్థంతో వారి కుమారులు వెంకటయ్య సొంత ఖర్చుతో ఆలయాన్ని నిర్మించి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేశారు. దేవతా మూర్తిని గ్రామంలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. వేద మంత్రాఛ్ఛోరణలతో పోచమ్మ దేవతా విగ్రహన్ని ప్రతిష్ఠించారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న జాగృతి నాయకులు

వీణవంక: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాఖీ పండుగ సందర్భగా విద్యార్థినులు తమ అన్నయ్యలకు హెల్మెట్ బహూకరించాలని తెలంగాణ జాగృతి నాయకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది వాహనదారులు చనిపోతున్నారని వాటి నివారణకు ప్రతి చెల్లెలు తమ అన్నయ్యకు హెల్మెట్ బహూకరించాలన్నారు. నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు మద్దుల రాజ్‌కుమార్, కుమార్, శ్రీనివాస్, సంపత్, రాజ్‌కుమార్, రాజశేఖర్, కుమారస్వామి, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు


హుజూరాబాద్‌లో పూజలు చేస్తున్న మహిళలు

హుజూరాబాద్ టౌన్: వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు వరలక్ష్మీ వ్రతాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంతోషిమాత, కన్యకాపరమేశ్వరి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు అమ్మవార్లకు ఒడు బియ్యం, చీర, పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యం సమర్పించారు.

సైదాపూర్‌లో...

సైదాపూర్: మండలంలోని వెన్కేపల్లి సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మి వ్రతం ఆచరించారు. అమ్మవారికి కానుకలు సమర్పించారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్ష


హుజూరాబాద్‌లో రిలే దీక్ష చేస్తున్న నాయకులు

హుజూరాబాద్ టౌన్: ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంభిస్తోందన్నారు. కార్యక్రమంలో మారపల్లి శ్రీనివాస్‌మాదిగ, కాళేశ్వరపు సాల్‌మోన్‌మాదిగ, అంబాల కుమారస్వామి, పోచంపల్లి సహాదేవ్‌మాదిగ, సంపత్‌మాదిగ, భాస్కర్, రాజు, శ్రీనివాస్‌మాదిగ, మహేందర్, రమేష్, అశోక్, శ్రీనివాస్, సురేందర్‌మాదిగ, భిక్షపతి, అయిలయ్య పాల్గొన్నారు.

మీజిల్స్-రూబెల్లా టీకాపై అవగాహన సదస్సు

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మీజిల్స్-రూబెల్లా టీకాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు సరిత మాట్లాడుతూ 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సు గల వారందరికి మీజిల్స్-రూబెల్లా టీకా వేస్తామన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఐదు వారాల పాటు ఈ టీకాలు వేస్తామని తెలిపారు. ఈ టీకా ద్వారా మీజిల్స్ వల్ల కలిగే మరణాలను, రూబెల్లా వల్ల కలిగే అంగవైకల్యాలను నివారించవచ్చున్నారు. ఈ నెల 10వ తేదీన నులిపురుగుల నివారణకై అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గెల్లు లక్ష్మి-మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు బాలాజీ పాల్గొన్నారు.

వంట గ్యాస్ రాయితీ ఎత్తివేతపై ప్రజల ఆగ్రహం

హుజూరాబాద్: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై రాయితీ ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయంతో పేదలపై పెను భారం పడనుంది. గ్యాస్ సబ్సీడి ప్రతి నెల రూ.4తగ్గిస్తూ కాలక్రమేనా రాయితీని స్వస్తి పలికేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సామన్య, మధ్యతరగతి ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కిరోసిన్, చక్కెరపై సబ్సీడి ఎత్తివేయడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. ఈ తాజా గ్యాస్ సబ్సీడీపై నిర్ణయంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఉండాలని ఉద్దేశ్యంతో తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికి గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టింది. ఇంత వరకు బాగానే ఉన్నా గ్యాస్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తివేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం మధ్య తరగతి కుటుంబాలకు మింగుడు పడడం లేదు. రాయితీని ఎత్తివేస్తే మళ్లీ కట్టెల పొయ్యిపై వంటలు వండుకునే పరిస్థితి నెలకొంది. హుజూరాబాద్, జమ్మికుంటలలో ఇండేన్, హెచ్‌పీ, భారత్ ఆయిల్ కంపెనీలకు చెందిన లక్షకు పైగా గ్యాస్ వినియోగదారులున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయ వద్దని మహిళలు కోరుతున్నారు.

● సబ్సిడీ ఎత్తివేయడం దారుణం
ఇందిర, గృహిణి, బొమ్మకల్



గ్యాస్ సబ్సిడి ఎత్తివేయడం చాలా దారుణం.. కేంద్రం సబ్సిడీ ఎత్తివేస్తే సిలిండర్ ధరలు పెరిగే అవకాశం ఉంది. కట్టెల పొయ్యిలనుంచి గ్యాస్ పొయ్యిలు అలవాటు చేసిన ప్రభుత్వం సబ్సీడీ ఎత్తివేయాలని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు.

తల్లి ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరం

డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి

హుజూరాబాద్: తల్లి ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరమని హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది తల్లులు తమ బిడ్డలకు డబ్బా పాలు తాగిస్తున్నారని ఇది బిడ్డకు మంచిది కాదన్నారు. ముర్రుపాలతో బిడ్డ ఆరోగ్యం బాగుంటుందన్నారు. తల్లిపాల వారోత్సవాలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ప్రతాప్, సీడీపీవో శారద, డాక్టర్లు అనిల్, విజయరావు, అనితరెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

ఇల్లందకుంట: పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలతోనే ఆరోగ్యంగా ఉంటారని గ్రామ సర్పంచ్ బుర్ర రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిసేడు, మల్యాల గ్రామాల్లో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ముర్రుపాలతోనే పుట్టిన పాపకు రోగ నిరోదక శక్తి పెరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సరస్వతీ, గూడెపు ఓదెలు, ఏఎన్ఎం రజీయా, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, సరిత, రాజమణిలతో పాటు పాల్గొన్నారు.

వీఏవోలకు వేతనాలు అమలు చేయడం హర్షణీయం

కరీంనగర్ టౌన్: విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వీఏవో)లకు రాష్ట్ర ప్రభుత్వం 3వేల రూపాయల గౌరవ వేతనం అమలు చేయడం హర్షణీయమని వీఏవోల సంఘం ప్రతినిధులు అన్నారు. శుక్రవారం టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రూప్‌సింగ్ ఆధ్వర్యంలో మంత్రి ఈటల రాజేందర్‌ను ఆర్అండ్‌బీ అతిథిగృహంలో కలిసి సీఎంకు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరె రాఘవులు, బొల్లంపల్లి అయిలయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అందరికి అందుబాటులో... ఆపదలో ఆదుకునే టోల్‌ఫ్రీ నెంబర్లు

అత్యవసర పరిస్థితుల్లో సేవలకు సిద్ధం

● **అంబులెన్స్, పోలీసు, ఫైర్ సేవలు ఉచితం**

కరీంనగర్ క్రైం: ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినా, అగ్నిప్రమాదం జరిగినా సత్వర సేవలు అందాలంటే ఆయా టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్ కాల్ చేసి సమాచారం అందిచవచ్చు. అత్యవసర పరిస్థితిలో ఎవరినీ? ఎలా? సంప్రదించాలనే విషయాలపై ప్రభుత్వం కొన్ని టోల్‌ఫ్రీ ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసింది. మరికొన్ని లాండ్ నెంబర్లు, సెల్ నెంబర్లకు కూడా ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చు వాటి వివరాలు ఇలా ఉన్నాయి. రోడ్డు ప్రమాదం జరిగినా, గుండెపోటు, గర్భిణులు ఇతర అత్యవసరమైన సమయంలో ప్రాథమిక వైద్య సేవల కోసం సెల్‌ఫోన్, లాండ్ ఫోన్ ద్వారా 108కు కాల్ చేస్తే చాలు పది నిమిషాలలో 108 అంబులెన్స్ అక్కడికి చేరుకొని దగ్గరలోని ఆసుపత్రికి తరలిస్తుంది. అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో 2243399 (కరీంనగర్) నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. పోలీసు సేవలు పొందాలనుకునేవారు టోల్ ఫ్రీ నెంబర్ 100కు ఫోన్ చేస్తే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చర్యలు చేపడతారు. క్రైం స్టాపర్ 1090 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేస్తే సత్వర పోలీసు సేవలు లభిస్తాయి. ఉమెన్ ప్రొటక్షన్ సెల్ 1091 టోల్ ఫ్రీ నెంబర్‌కు మహిళలకు సంబంధించిన సమస్యలు, ఇతర సమాచారాన్ని అందించవచ్చు. అవినీతి నిరోధకశాఖ టోల్ ఫ్రీ నెంబర్ 155361కు ఎలాంటి అవినీతిపై అయినా సమాచారాన్ని అందించవచ్చు. ఇవి కాకుండా హాక్ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని దీని ద్వారా కూడా అత్యవసర సమయాల్లో పోలీసు సేవలను ఉపయోగించుకోవచ్చు. షీ టీం 9440795182కు మహిళలు, యువతులు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలపై ఎలాంటి సమాచారాన్నైనా అందించి అత్యవసర పోలీసు సేవలను పొందవచ్చు.

నిధుల కేటాయింపుపై హర్షం

టవర్‌సర్కిల్: బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం 3.50 కోట్లు రూపాయలు మంజూరు చేస్తూ బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేయడంపై బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లాశాఖ హర్షం వ్యక్తం చేసింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కోదండరాం, గౌరవ అధ్యక్షుడు సత్యం, నియోజకవర్గ అధ్యక్షుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

'రాజకీయపబ్బం గడుపుకునేందుకే పొన్నం దీక్షలు'

కరీంనగర్ టౌన్: రాజకీయ పబ్బం గడుపుకోవడానికే మాజీ ఎంపీ పొన్న ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష డ్రామా చేస్తున్నారని సీనియర్ కార్పొరేటర్ వై.సునీల్‌రావు ఆరోపించారు. పొన్నం అధికారం కోసమే ఆరాటం చేశారే తప్ప ఏనాడూ విద్యారంగ అభివృద్ధికి, మెడికల్ కళాశాల ఏర్పాటుపై కృషిచేయలేదని ఆరోపించారు.

తల్లి పాలపై అవగాహన ర్యాలీ

సుభాష్‌నగర్: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం చల్మెడ వైద్య విద్యార్థులు స్థానిక గీతాభవన్ చౌరస్తా నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు తల్లి పాలలో ఉండే పోషకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో చల్మెడ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆసిమ్, చిన్న పిల్లల వైద్య నిపుణులు మాడూరి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ అజయ్ పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రత్నం గ్లోబల్‌లో వరలక్ష్మి వ్రతం



వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయినులు

కరీంనగర్ కల్చరల్: స్థానిక విద్యానగర్‌లోని రత్నంగ్లోబల్ స్కూల్‌లో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థినులు పూజా సామాగ్రితో వచ్చి వ్రత పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకుడు రత్నయ్య, డైరెక్టర్ సరోజా రత్నం, కరస్పాండెంట్ రమేశ్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లిలో గల ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గట్టుదుద్దెనపల్లిలోని ఆంజనేయస్వామి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం, గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ, అదనపు తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గట్టుదుద్దెనపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం జిల్లాలోనే ఎంతో పేరు గాంచిందన్నారు. ధర్మకర్తలు ఆలయాభివృద్ధికి మరింత పాటుపడాలని కోరారు. ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల రాజయ్య, ఎంపీపీ మాతంగి లింగయ్య, రాష్ట్ర కమటీ సభ్యుడు జీవీ రామకృష్ణారావు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు యం నగేష్, వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆకుల గోపాల్‌రావు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న ఆంజనేయస్వామి నూతన పాలకవర్గం, శ్రీచైతన్యలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తిమ్మాపూర్: ఉన్నత చదువులు విద్యార్థుల భవిష్యత్తుకు కొలమానమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. ఎల్ఎండీలోని శ్రీచైతన్య కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నామని స్పష్టం చేశారు. ఒక పార్టీలో ఒక విద్యార్థికి సభ్యత్వం ఉంటే సైనికుల చేతిలో ఉన్నట్టేనన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థుల ఉన్నత, విదేశీ చదువుల కోసం ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని కోరారు. క్రమశిక్షణ కలిగి ఉండే విద్యార్థులకే సభ్యత్వం తీసుకొనే అవసరం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థినులకు సభ్యత్వాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట జడ్పీటీసీ సిద్దం వేణు, జిల్లా టీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జ్ ఫరేజ్, జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మధుసూదన్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, శ్రీనాధ్‌గౌడ్, శేఖర్‌బాబు, ఎం శ్రీనివాస్, పొన్నం శేఖర్, శ్రీనివాస్, అంజన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు

● ముఖ్యమంత్రి హుందాగా మాట్లాడాలి ● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొమ్మ శ్రీరాం చక్రవర్తి


సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మశ్రీరాం చక్రవర్తి

చిగురుమామిడి: అధికారం చేతిలో ఉందని నియంతృత్వ పాలన, ప్రశ్నించే హక్కులను కాలరాయడం, ప్రజా వ్యతిరేఖ విధానాలతో పరిపాలన కొనసాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. మండలంలోని రేకొండలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ హుందాగా మాట్లాడితే ప్రజాస్వామ్య విలువలు పెరిగి పాలకులపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. అధికార పార్టీ ఎలాంటి తప్పులు చేసిన ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉందని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ దొరల పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. నేరెళ్ల సంఘటన కళ్లకు కట్టినట్లు కనిపించినప్పటికీ కనీసం బాధితులను పరామర్శించకుండా సీఎం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇసుక మాఫీయా వల్ల ఎంతో మంది అమాయకుల ప్రాణాలు పోతున్నప్పటికీ సీఎం కేసీఆర్ బాధితుల సమస్యలు పట్టించుకోకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగర మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, కొనేటి రాములు, బోయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గన్నేరువరం: రెడ్డి వర్గంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలతో ఆదుకునేందుకు వెంటనే రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్గి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై మధుసూధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి సమాజంలో నేడు చాలా మంది దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి కుల సంఘాలను ఏకతాటి పైకి తేవాలని కోరారు. గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెడ్డి జాగృతి కమిటీలు వేయాలన్నారు. అనంతరం గన్నేరువరం రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా కాంతాల ప్రశాంత్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తాడూరి రాఘువేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాంతాల సందీప్‌రెడ్డి, కార్యదర్శిగా చింతల శ్రీధర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోరెడ్డ శంతన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గుర్రం విష్ణువర్ధన్‌రెడ్డి, నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పృధ్వీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరెస్సెస్, ఏబీవీపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో రక్షాబంధన్

మానకొండూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసుస్టేషన్‌లో ఆరెస్సెస్, ఏబీవీపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్‌ను ఘనంగా నిర్వహించారు. ఆరెఎస్సెస్ ఖండకార్య గీకురు శ్రీనివాస్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు రాపాక ప్రవీణ్, రాపాక అనిల్, నూనె శ్రావణ్, పిట్టల అభిలాష్, అరుణ్, శ్రీకాంత్, ఉదయ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం...

● వాహనాల రాకపోకలకు అంతరాయం

గన్నేరువరం: మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో శుక్రవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. గౌడ సంఘం ఎదుట ప్రధాన రహదారిపై సిమెంట్ బస్తాలతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ మంచినీటి పైపులైన్ గేట్‌వాల్ గుంతలో ప్రమాదవశాత్తు పడిపోయింది. గేట్‌వాల్‌పై కాంక్రీట్ బిల్లను పెట్టకపోవడంతో ప్రమాదం జరిగింది. రోడ్డుపై ట్రాక్టర్ ఉండడంతో మైలారం వైపునకు వెళ్లే ఆర్టీలు, వాహనాలు బస్సులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా పంచాయితీ సిబ్బంది స్పందించి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న గేట్‌వాల్‌లపై సిమెంట్ కాంక్రీంటు స్లాబ్‌లను అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.


గన్నేరువరంలో గేట్‌వాల్ గుంతలో దిగబడిన ట్రాక్టర్

మిషన్ భగీరథ పనులు ప్రారంభం

గన్నేరువరం: మండలంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని ఖాసీంపేటలో సర్పంచ్ ఏలేటి చంద్రారెడ్డి శుక్రవారం పనులను ప్రారంభించి దగ్గరుండి చేయిస్తున్నారు. ఇంటింటికీ మంచినీరు అందించేందుకు పైపులను బిగిస్తున్నారు. దీంతో గ్రామంలోని ప్రజలందరికీ అన్ని కాలాల్లో సురక్షిత నీరు లభించనుందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సందవేని తిరుపతి, వార్డుసభ్యుడు సందవేని ఐలయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, జగన్, సంతోష్, రాజు, కూలీలు ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, తదితరులు

మార్గమధ్యలో 108లోనే ప్రసవం

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేటకు చెందిన బొజ్జ మమత అనే గర్భవతి గురువారం అర్ధరాత్రి 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ఎలాంటి ఆపద రాకుండా చూశారు. తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పామని 108 ఈఎంటీ రాజు, పైలట్ పర్శరాములు తెలిపారు.

'చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయండి'

మానకొండూర్: ఆగష్టు 9న నిర్వహించనున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. ఆధార్ కార్డు లింక్, జాబ్‌కార్డులలో పేర్లు తప్పులున్నాయనే సాకుతో చెల్లింపులను నిలిపి వేస్తున్నారని ఆరోపించారు. ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టం చేసి, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం కూలీలకు మెరుగైన నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూంలను నిర్మించి, నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం సభ్యులు ల్యాగల బాల్‌రెడ్డి, నాగుల సంపత్, జెట్టి ఎల్లయ్య, అగ్గి అంజి, పి కనుకయ్య, మందల సంపత్‌రెడ్డి ఉన్నారు.

దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలి

తిమ్మాపూర్: ప్రభుత్వ భూములను సర్వే చేయించి దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్ తిమ్మాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ భూములను అగ్రకుల పెత్తందారులు ఆక్రమించుకున్నారని వాటిని సర్వే చేయించి దళితులకు న్యాయం చేయాలని కోరారు. తిమ్మాపూర్ తహసీల్దార్ జగత్‌సింగ్‌కు సుంకరి సంపత్, బి లక్ష్మన్‌లతో కలిసి వినతిపత్రం సమర్పించారు.

తిమ్మాపూర్: స్థానిక తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన జగత్‌సింగ్‌ను బీజేపీ మండల నాయకులు శుక్రవారం పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతం శ్రీనివాస్, కార్యదర్శి అలుమల్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మడుపు శ్రీనివాస్‌రెడ్డి, తొర్తి సంతోష్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన టీడీపీ నేతలు

తిమ్మాపూర్: నేరెళ్ల బాధిత కుటుంబాలను పరామర్శించి హైదరాబాద్ వెళ్తున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని టీడీపీ మండల నాయకులు అల్గునూర్ వద్ద కలిసి మాట్లాడారు. రేవంత్‌ను కలిసిన వారిలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గోపు మల్లారెడ్డి, ఎం శ్రీనివాస్, బి పర్శరాం, రాములు, నర్సయ్య, గోపు అంజిరెడ్డి, నేరెళ్ల జంపయ్య, కనకయ్య, శ్రీనివాస్, ఆగయ్య, తదితరులు ఉన్నారు.

ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

మానకొండూర్: కరీంనగర్ మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ చేపట్టే ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్‌ను మైనార్టీ సెల్ మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీయం కేసీఆర్ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేస్తానని హమీ ఇచ్చి మర్చిపోయారన్నారు. మెడికల్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ శనివారం చేపట్టబోయే దీక్షకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపాలని వారు కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షబ్బీర్, ఖాసీం, కయ్యూం, అప్రోజ్ ఉన్నారు.

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

శంకరపట్నం: మండలంలోని చింతపల్లి గ్రామ శ్రీ భ్రమరాంభమల్లికార్జున ఆలయంలో భక్తులు శ్రావణ శుక్రవారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఆలయంలో మొక్కులు చెల్లించారు.

తిమ్మాపూర్: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్ఎండీ తపాల నరసింహ దేవాలయంలో ఈ నెల 9న ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం హోమం నిర్వహించారు.

గన్నేరువరం: మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయం, మార్కండేయ దేవాలయం, మైలారం మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

దీక్షకు అడ్డంకులెందుకు

- అంతరాయం ఉంటే మరోచోట అనుమతివ్వాలి
- పోలీసులు బెదిరింపులను మానుకోవాలి
- డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్ అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన కరీంనగర్‌లో వైద్య కళాశాల ఏర్పాటు హామీ అమలు కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ప్రశ్నించారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడేళ్లయినా వైద్య కళాశాల అతీగతీ లేదని, పలుమార్లు లేఖలు, వినతి పత్రాలు ఇచ్చినప్పటికి ప్రభుత్వం పట్టించుకోనందునే పొన్నం ప్రభాకర్ ఆమరణ దీక్షకు నిర్ణయించారని అన్నారు. దీక్షకు అనుమతి ఇవ్వక పోగా విద్యార్థులను కళాశాల యాజమాన్యాలను, ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ పోలీస్ కమిషనర్ ప్రకటనలు చేయడం దుర్మార్గమైందన్నారు. విద్యార్థులు దీక్షకు వస్తే జు వైనల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెబుతున్న సీపీ అదే కేసీఆర్ సభకు విద్యార్థులను గంటల పాటు రోడ్లపై నిలబెట్టి స్టేడియంకు తరలించిన సమయంలో ఎందుకు జువైనల్ చట్టాన్ని అమలు చేయలేదని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలకు కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో రద్దు చేశారని చెబుతున్న టీఆర్ఎస్ నాయకులు ఆ తర్వాత సీఎం హోదాలో కేసీఆర్ ఏ విధంగా హామీ ఇచ్చారని, కిరణ్ కుమార్‌రెడ్డి తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరు నెలల ముందుగానే రాష్ట్రపతి పాలన తీసుకువచ్చామని అన్నారు. పొన్నం దీక్షకు అనుమతి ఇవ్వకపోవడంలో ట్రాఫిక్ సమస్య ఉందంటున్న సీపీ మరోచోట అనుమతి ఇవ్వాలని కోరారు. సిరిసిల్ల డీఎస్పీ ప్రభుత్వ ఏజెంట్‌గా ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ఇసుక ప్రమాదానికి కారణమయంది కాంగ్రెస్ లారీ అని చెప్పడం ఎంత వరకు సమంజసమని అన్నారు. తాము ప్రమాదానికి గురైన లారీపై చర్యలు తీసుకోవాలని, మృతుడికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఇంత వరకు జరిగిన ఇసుక లారీ ప్రమాదాల్లో మృతిచెందినవారి వివరాలు, ఎంత మందికి పరిహారం అందించాలనే వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న కటకం మృత్యుంజయం

నేటి పొన్నం ప్రభాకర్ దీక్షకు జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీగా తరలిరావాలని కటకం పిలుపునిచ్చారు.

పొన్నం దీక్షకు మద్దతుగా ఎస్‌యూ విద్యార్థి ఆధ్వర్యంలో

గోడ ప్రతుల ఆవిష్కరణ

కరీంనగర్ అర్బన్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం నేటి నుంచి తలపెట్టిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షకు మద్దతుగా శాతవాహన యూనివర్సిటీలో శుక్రవారం అన్ని విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత 2014 ఆగస్టు 4వ తేదీన సీఎం కేసీఆర్ నగరానికి వచ్చిన సందర్భంగా కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఇచ్చిన హామీకి కట్టుబడి లేకుండా తన స్వంత జిల్లా అయిన వంటి సిద్దిపేట జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన కరీంనగర్‌పై ఇంత కక్ష సాధింపు ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎన్ఓసి ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పోలీసు దీక్షకు అనుమతి ఇవ్వక పోవడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా అభివర్ణిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ టీఎస్‌యు అధ్యక్షుడు దరువుల రాకేష్, యూత్ కాంగ్రెస్ పార్లమెంటరీ అధ్యక్షుడు నాగి శేఖర్, ఎఎస్ఎఫ్, ఎవైఎఫ్, ఎన్ఎస్‌యుఐ అంబేద్కర్ సంఘం, ఎంఆర్‌పీఎస్ నాయకులు పొన్నం దీక్షకు పూర్తిగా మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఎఎస్ఎఫ్ అధ్యక్షుడు మనికంఠ రోహిత్, టీవీయు అధ్యక్షుడు నాగి అజయ్, రాష్ట్ర కార్యదర్శి బద్రిగౌడ్, ములుగు ప్రకాశ్, ఎఐవైఎఫ్ సహాయ కార్యదర్శి యుగేందర్, తెలంగాన ప్రజా పరిరక్షణ సంఘం నాయకులు నరేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు సామ్రాట్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు కొంకటి ప్రవీణ్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ నాయకులు గొల్లపల్లి అంజయ్య, కాశిపాక రాజేశ్, శ్యాం, మురళి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల కోసం ఆమ'రణం'

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు జిల్లాలో రాజకీయ అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ గ్రూపు విబేధాలు వీడి కలిసికట్టుగా పొన్నం నిరవధిక నిరాహార దీక్షను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. దీక్షా శిబిరాన్ని ప్రారంభించేందుకు కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నేత, మాజీ హోంమంత్రి జానారెడ్డి కరీంనగర్‌కు వస్తున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కటకం మృత్యుంజయం పార్టీ శ్రేణులను, ప్రజలను దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిందిగా పిలుపునిచ్చారు. నేరెళ్ల ఘటన నేపథ్యంలో టీఆర్ఎస్‌ను డిఫెన్స్‌లో పడవేశామని భావిస్తున్న కాంగ్రెస్ మెడికల్ కళాశాల వ్యవహారంతో ప్రజల మద్దతును మరింతగా కూడగట్టుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఇదే సమయంలో జిల్లాకు సీఎం ఇచ్చిన హామీలన్నింటిని తెరపైకి తెచ్చి ప్రజలను ఆలోచింపజేయాలని కూడా ప్రయత్నిస్తున్నది. కాంగ్రెస్, టీఆర్ఎస్ ఈ వైద్య కళాశాల నేపథ్యంలో మాటల యుద్ధానికి దిగుతున్నాయి. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కళాశాల ఏర్పాటును డిమాండ్ చేస్తున్నామని కాంగ్రెస్ పేర్కొంటుండగా కనుమరుగవుతున్నామనే భయంతో నే కాంగ్రెస్ నేతలు నిరాహార దీక్షలకు పూనుకుంటున్నారని మంత్రి ఈటల రాజేందర్ ఎదురుదాడికి దిగడంతో రాజకీయ వివాదం రగులుకుంటున్నది. మరోవైపు స్వచ్ఛంద సంస్థ అయిన లోక్‌సత్తా వైద్య కళాశాల కోసం పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న దీక్షకు సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ కూడా దీక్షకు మద్దతుగా ఉంటామని ప్రకటన జారీ చేసింది. పొన్నం ప్రభాకర్ తన దీక్షకు మద్దతు పలికి నైతికంగా తనవెంట ఉండాలని స్వయంగా కోరడంతో మేధావులు, విద్యావంతులు, ఇతర స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా ఆయన దీక్షకు సానుకూలత వ్యక్తమవుతున్నది.

● అనుమతి ఇవ్వకున్నా దీక్షకు ఏర్పాట్లు

ఈ నెల 5న తెలంగాణ చౌక్‌లో తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అందుకోసం ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. పొన్నం ప్రభాకర్ దీక్షకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కరీంనగర్ జిల్లా కేంద్రానికి తరలిరావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కరీంనగర్‌లో పొన్నం దీక్షకు మద్ధతుగా భారీ హోర్డింగ్‌లు, బ్యానర్లు వెలిశాయి. ఇప్పటి వరకు పొన్నం దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.


పొన్నం నివాసం ఎదుట ఏర్పాటు చేసిన షామియానా

● ముందస్తు అరెస్టు చేసే అవకాశం

పొన్నం ప్రభాకర్‌ను దీక్షాస్థలికి రాకముందే గృహనిర్బంధం చేసే అవకాశం ఉన్నదని తెలియడంతో పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆయన ఇంటికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి కూడా వచ్చే కార్యకర్తలను తెల్లవారుజాము వరకే జిల్లా కేంద్రానికి చేరుకొని ఒకవేళ పొన్నంను అరెస్టు చేస్తే అడ్డుకోవాలని నాయకులు పార్టీ శ్రేణులను కోరుతున్నారు. సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి జగిత్యాల నియోజకవర్గం నుంచి, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున శ్రేణులను దీక్షకు మద్దతుగా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉన్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఆరెపల్లి మోహన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సుద్దాల దేవయ్య, ఈర్ల కొమురయ్య, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మహంకాళి స్వామి, ఏనుగు మనోహర్‌రెడ్డి, నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలను కరీంనగర్ తరలివెళ్లేందుకు సమాయత్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబులతో సహా అందరు సీనియర్ కాంగ్రెస్ నేతలను, పార్టీ శ్రేణులను తరలించేందుకు చూస్తున్నవారిని శుక్రవారం రాత్రే అరెస్టు చేసే అవకాశాలున్నాయని తెలుస్తున్నది.

● భారీగా పోలీసుల మోహరింపు

పోలీసులు కూడా పొన్నం నిరాహార దీక్ష నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవడానికి సీపీ ఆదేశాల కోసం సంసిద్ధంగా ఉన్నారని సమాచారం. జిల్లా కేంద్రంలో ఉన్న పోలీసు బలగాలకు తోడుగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇతర జిల్లాల నుంచి 1200 మంది పోలీసులను కరీంనగర్‌కు రప్పిస్తున్నారని సమాచారం. జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని దారుల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేసి జిల్లా కేంద్రానికి ఇతరులు దీక్షకు మద్దతుగా రాకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. నగరంలో పోలీసుల కదలికలు పెరగడంతో వైద్య కళాశాల కోసం పొన్నం ప్రభాకర్ చేపడుతున్న దీక్ష ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశాలున్నట్లు కనిపిస్తున్నది.

● రాజకీయ ఉనికి కోసమే : అధికార పక్షం

తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఈ నిరాహార దీక్ష వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. ఒక వైపు నేరుగా మంత్రి ఈటల విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పొన్నం ప్రభాకర్ దీక్ష కేవలం రాజకీయ ఉనికి కోసమేనని ప్రకటించడంతోపాటు కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి వయాబిలిటీ లేదని, ఎంసీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఆనాడు నిరాహార దీక్షలు చేయనివారు, తమ ప్రభుత్వంపై ఒత్తిడితేనివారు ఇప్పుడు ఎందుకు ఆ చర్యలకు పాల్పడుతున్నారని మంత్రి విమర్శించారు. పొన్నం ప్రభాకర్ కూడా దీనికి మరింత ఘాటుగా స్పందిస్తూ మంత్రి ఈటల చెబుతున్న మాటలు నిజమైతే ఎంసీఐ ఇచ్చిన నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని, సీఎంతోపాటు మంత్రి ఈటల రాజేందర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది నిజం కాదా స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు సిద్ధం వేణు, బంజారాభేరి జిల్లా అధ్యక్షుడు బి తిరుపతి నాయక్, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతల దీక్షలు దొంగ దీక్షలంటూ పోస్టర్‌ను ముద్రించి విడుదల చేశారు.

ఇసుక కాంట్రాక్టర్, లారీ యజమానులపై..

కేసులెందుకు పెట్టలేదు..

టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

సుభాష్‌నగర్: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనలో ఇసుక కాంట్రాక్టర్, లారీల యజమానులపై ఇంత వరకు కేసులు నమోదు చేయలేదని టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నేరెళ్ల సంఘటనపై న్యాయ విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెలకాంతం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక మాఫియా సీఎం కేసీఆర్ బంధువులదేనని ఆరోపించారు. ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరసన తెలిపిన వారిపైనే కేసులు నమోదు చేసి పోలీసులు గొడ్లను బాదినట్లుగా బాదారని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ పేదలకు అండా ఉంటుందని బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతుందన్నారు.


గజ్జెల కాంతం చేపట్టిన దీక్షను విరమింపజేస్తున్న రేవంత్‌రెడ్డి, మోత్కుపల్లి

దళితులకు రక్షణ లేకుండా పోయింది

అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో ఇలాంటి సంఘటన ఏనాడూ చూడలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో నిజాంకంటే దుర్మార్గమైన పాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్ర భుత్వ దుర్మార్గానికి దళితులు బలై పోతున్నారని ధ్వజమెత్తారు. సిరిసిల్ల జిల్లా ఎస్పీ బాధితులను దారుణంగా కొట్టారని, అంతేకాకుండా బాధితుల భార్యాపిల్లలపై కేసులు నమోదు చేస్తామని బెదిరించారని ఆరోపించారు. అది పోలీసుల మాట కాదని కేసీఆర్ మాట అని అన్నారు. వందలాది లారీలు తిరిగేచోట ప్రజల రక్షణ కోసం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ దుర్మార్గానికి ఇప్పటి వరకు 46 మంది చనిపోయారని తెలిపారు. సెప్టెంబర్ 15లోగా బాధితులందరికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా లారీల ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఎస్పీని సస్పెండ్ చేయడంతోపాటు సంబంధిత పోలీసులందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. 15లోగా బాధితులకు న్యాయం జరగకపోతే అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పోరాటం చేస్తామని తెలిపారు. గజ్జెల కాంతం మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. నేరెళ్ల ఘటనపై ఇంత వరకు ఎవరిపై కూడా చర్యలు తీసుకోలేదన్నారు. దళితులు గుండాలని తూలనాడడం సరైంది కాదన్నారు. కేసీఆర్‌కు భయం పట్టుకోవడం వల్లే అలాంటి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రమణారావు, నాయకులు పుట్ట నరేందర్, దామెర సత్యం, కళ్యాడపు ఆగయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి, జెల్లోజు శ్రీనివాస్, బొలుమాల సదానందం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి మహేశ్, బొంకూరి సురేందర్, బోగె పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రిమాండ్ ఖైదీ మృతి

పోలీసుల చిత్రహింసల వల్లనే మృతి చెందాడని భార్య ఆరోపణ


మృతి చెందిన వెంకటేశ్

కరీంనగర్ క్రైం : కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కడమంచి వెంకటేశ్(25) కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. వెంకటేశ్‌ను సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీసులు 25 రోజుల కిందటే అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారని, ఆ గాయాలతోనే అనారోగ్యంపాలుకాగా పోలీసులు, ఆసుపత్రి వైద్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే వెంకటేశ్ మృతి చెందాడని మృతుడి భార్య రేణుక, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతున్న సమయంలో మలద్వారం నుంచి రక్తస్రావం అయినా కూడా వైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు. బంగారం చోరీ చేశానని వెంకటేశ్‌ను చేయని నేరాలు ఒప్పుకోమని ఎల్లారెడ్డిపేట పోలీసులు తీవ్రంగా కొట్టారని వెంకటేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తనతో చెప్పాడని అతడి భార్య తెలిపింది. తన భర్తను పోలీసులు చిత్రహింసలకు గురి చేసి పొట్టనపెట్టుకున్నారని వాపోయింది. ఇద్దరు చిన్న పిల్లలు సమ్మక్క(4), జంపన్న (8 నెలలు)లతో తన బతుకును బజారుపాలు చేశారని రోదించటం అందరినీ కలచి వేసింది. ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంకటేశ్ అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకుని నాలుగు రోజులు అక్కడి పోలీసు ఠాణా చుట్టూ తిరిగినా వెంకటేశ్ ఆచూకీ తెలిపలేదని చివర కు ఆసుపత్రిపాలు చేసి ప్రాణాలు తీశారని ఆరోపించారు. వెంకటేశ్ మృతి వార్త తెలుసుకున్న అతడిభార్య రేణుక, ఇతర కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కొద్దిసేపు ఆందోళన చేశారు. వేములవాడలోని బావుపేటకు చెందిన వెంకటేశ్‌ను దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసి జూలై 13న కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న వెంకటేశ్‌కు 26న తీవ్ర జ్వరంరాగా జైలు అధికారులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వెంకటేశ్ గురువారం రాత్రి 9:20 గంటలకు మృతి చెందాడు. మృతుడి కుటుంబం బుడుగజంగాలకు చెందినవారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో నాలుగు చోరీ కేసుల్లో జూలై 13న రిమాండ్ చేయగా 22న గంభీరావుపేట పోలీసులు పిటివారెంట్‌పై వెంకటేశ్‌ను కోర్టులో హాజరుపరిచారు. వెంకటేశ్ తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. వైద్యం అందిస్తుండగానే పరిస్థితి విషమించి మృతి చెందాడని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ జడ్జి, ఆర్‌డీఓ సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన టిప్పర్

10మందికి గాయాలు

ఇల్లంతకుంట : అతివేగంగా వచ్చిన టిప్పర్ ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టడంతో అందులో కూర్చున్న 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన కునవేని బాలవ్వ, కనుకవ్వ, నీరజ, తీగల భూదవ్వ, మిడిదొడ్డి ఎల్లవ్వ, రెడ్డి లక్ష్మి, నర్సవ్వ అదే గ్రామానికి చెందిన రాయమల్లు ఆటోలో పత్తిలో పనిచేయడానికి వెలుతున్నారు. అనంతగిరి సమీపంలోని కమాన్‌వద్ద ఆటోను ఆపుకున్నారు. ఇసుకను ఖాళీ చేసి వస్తున్న టిప్పర్ ఒక్కసారిగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇందులో కూర్చున్న వారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో భూదవ్వ, రెడ్డి లక్ష్మి, ఎల్లవ్వలకు తీవ్రగాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి, మిగతావారిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. క్షతగాత్రులను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. గాయపడ్డ వారిని ఆదుకుంటామన్నారు.

ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్న ఇసుక లారీ : వ్యాన్ డ్రైవర్ మృతి


రియాజ్(ఫైల్)

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో ఆగి ఉన్న వ్యాన్‌ను ఇసుక లారీ ఢీ కొన్న ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని దుబ్బపల్లి వద్ద ఆగి ఉన్న కోళ్ల వ్యానును గురువారం అర్ధరాత్రి ఇసుక లోడ్‌తో కరీంనగర్ వైపు వెళుతున్న ఎపీ 07 యుఏ 1188 నెంబర్‌గల లారీ వ్యానును వెనుక వైపు నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో కోళ్ల వ్యాను డ్రైవర్ ఎస్‌కె రియాజ్(43)మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా లక్షేటిపేట నుంచి కోళ్ల కోసం సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి శివారులోని ఓ కోళ్లఫారం వద్దకు ఎస్‌కె రియాజ్ కోళ్ల వ్యాన్‌ను నిలుపుకున్నాడు. ఇసుక లారీ అతివేగంతో వచ్చి కోళ్ల వ్యానును వెనుకనుంచి ఢీ కొంది. ఈ ఘనటలో వ్యానులో స్టీరింగ్‌పై కూర్చున్న డ్రైవర్ ఎస్‌కె రియాజ్ గాయాలతో మృతిచెందాడు. మృతుడి భార్య రహేనాబేగం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఇసుక లారీ డ్రైవర్ నాగర్‌కర్నూల్‌కుచెంది కొండూరి నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని బాలికకు తీవ్ర గాయాలు

మంథని: స్థానిక గాంధీచౌక్‌లో ద్విచక్రవాహనం ఢీకొని మండలంలోని ఎక్లాపూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి సుమంతి అనే బాలికకు శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో షాపింగ్ చేయడానికి గాంధీచౌక్‌లో ఆటోలో నుంచి దిగి షాపు వద్దకు వెలుతోంది. ఈ సమయంలో ముజాఫర్ అనే యువకుడు అతివేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి సుమంతిని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో సుమంతి కొద్ది దూరం ఎగిరి పడటంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. బాలికను హుటా హుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

బీదర్ టు జగిత్యాల.. వయా జన్నారం

- దొంగచాటుగా జగిత్యాలకు గుట్కా సరఫరా
- నలుగురి అరెస్టు, రూ.3.49 లక్షల నగదు స్వాధీనం
- రూ.2 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లతో పాటు రెండు వాహనాలు సీజ్


నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ అనంతశర్మ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాలలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం సాగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి జగిత్యాలకు రహస్యంగా గుట్కా చేరవేస్తున్నారు. వారానికి రూ.50 లక్షలు విలువ చేసే గుట్కా జగిత్యాలకు సరఫరా అవుతోంది. చాలా కాలంగా ఈ వ్యవహారం సాగుతుండగా, జిల్లా ఎస్పీ అనంత శర్మకు వచ్చిన పక్కా సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి దాడులు చేసి, నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడంతో పాటు సరఫరా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఎస్పీ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన ఓ ముఠా రెండు, మూడు జిల్లాలకు గుట్కా సరఫరా చేస్తోంది. మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు ఈ ముఠా చాలా కాలంగా బీదర్ నుంచి మంచిర్యాల జిల్లా జన్నారంకు పెద్ద ఎత్తున గుట్కాను తరలిస్తున్నారు. అక్కడి నుంచి నిత్యం జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వారానికి రూ.50 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్నారు. దీనిపై ఎస్పీకి సమాచారం రావడంతో నిఘా పెట్టారు. గురువారం జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయికి రెండు వాహనాల్లో గుట్కా వస్తుందనే సమాచారంతో ఎస్పీ పోలీసులను అప్రమత్తం చేశారు.

పోలీసులు చిన్న కొల్వాయికి చేరుకుని గుట్కా తరలిస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బానయ్యను అదుపులోకి తీసుకున్నారు. పెగడపల్లిలో ఎస్సై తనిఖీలు చేయగా, పెగడపల్లిలోని వెలకంటి శ్రీధర్ ఇంట్లో గుట్కా దించినట్లు సమాచారం రావడంతో అక్కడ తనిఖీ చేసి పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు గుట్కా వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్న గాజుల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు బోర్లకుంట రాజ వెంకటయ్యను అదుపులోకి తీసుకున్నారు. జన్నారం నుంచి జగిత్యాల జిల్లాకు చేరవేస్తున్న జన్నారం మండలం పొన్కల్ గ్రా మానికి చెందిన బోరుకాని బానయ్య(32), మునిమడుగుకు చెందిన బోర్లకుంట రాజవెంకటయ్య(33)లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి రూ.3 లక్షల 49 వేల 900 నగదును, రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, ఏపీ 09 సీజీ 7853 నెంబర్ గల షిఫ్ట్ కారు, ఏపీ 15 బీబీ 5875 నెంబర్ గల ఓమిని వ్యాన్‌ను సీజ్ చేశామన్నారు. అలాగే గ్రామాలకు గుట్కా ప్యాకెట్లను చేరవేస్తున్న పెగడపల్లి మండలం మద్దులపల్లెకు చెందిన వెలకంటి శ్రీధర్ (36), అయిత్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు(45)లను అరెస్టు చేశారు.

ఈ సమావేశంలో టౌన్ సీఐ ప్రకాశ్, సారంగాపూర్ ఎస్సై రణధీర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభ ప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ

● పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ అర్బన్: ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ నిలుస్తుందని పౌర సరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీచైర్ పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. వరదకాలువ ద్వారా ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలతో ఎస్సారెస్పీకి చుక్కనీరు రావడంలేదని తెలిపారు. ఆగస్టులో కూడా నీరు వచ్చే పరిస్థితి కనపడడంలేదన్నారు. ఇంతటి భయానక కరువులో కూడా ప్రాణహిత నది ద్వారా 225 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, మేడిగడ్డ వద్ద రోజుకు 4 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల రీడిజైన్‌తో నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పారు. 2018 జూలై వరకు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి గోదావరి నీటిని వరదకాలువ ద్వారా మల్లన్నసాగర్‌కు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తామన్నారు. దీనికోసం రోజుకు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.

● రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీకి జలకళ..

వరదకాలువ ద్వారా మూడు చోట్ల రిజర్వాయర్లు నిర్మించి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపడానికి సీఎం కేసీఆర్ డిజైన్ చేశారని తెలిపారు. ఇప్పటికే అనుమతులు ఇచ్చారని ఈ నెల 10న పోచంపాడులో రైతులతో భారీ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం హాజరయ్యే ఈ సభ విజయవంతం చేయడానికి జిల్లాల వారిగా కమిటీలు వేసి ఇన్‌చార్జ్‌లను నియమించామన్నారు. ప్రస్తుతం మిడ్‌మానేర్ ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి 504 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై 1.05 లక్షలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మానేరు నదిపై రాకపోకలకు ప్రజల ఇబ్బందులను తొలగించటానికి కొయ్యూర్. సనుగులలో రెండు వంతెనలు నిర్మించామన్నారు. మూడేళ్లలో వోదురువల్లి, మంథని నియోజకవర్గంలో మరో రోండు బ్రిడ్జిలను 150 కోట్లతో నిర్మించామని తెలిపారు. 100 కోట్లతో షాభాష్‌పల్లి వద్ద 4 లైన్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ఆర్టీసీ బస్టాండ్‌లను 15 కోట్లతో అభివృద్ధిపరుస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

● కనుమరుగవుతుందనే దీక్షలు..

రాజకీయంగా కాగ్రెస్ కనుమరుగవుతుందనే భయంతోనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమయ్యారని ఈటల విమర్శించారు. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ ప్రతి పాత జిల్లాకేంద్రంలో ఒక వైద్య కళాశాల, ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. మొదటి దశలో మహబూబ్‌నగర్, రెండో దశలో మెదక్ జిల్లా సిద్దిపేటలో వైద్యకళాశాలలు మంజూరు చేశారన్నారు. 2013లో కరీంనగర్‌లో వైద్యకళాశాల కావాలని కోరగా ఎంసీఐ బృందం పరిశీలించి ఇప్పటికే రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలున్నాయని, ఒక్కో కళాశాలకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరం ఉండగా రెండువేల పడకల ఆసుపత్రికి ఇక్కడ వయోబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని చెప్పారు. దాంతో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వైద్య కళాశాల ప్రతిపాదనను తిరస్కరించారని మంత్రి తెలిపారు. ఆ సమయంలోనే ధర్నా, ఆందోళన చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దీక్షలకు దిగడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పాత ఆసుపత్రి స్థలంలోనే కొత్తగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని, ఇప్పటికే దానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

● ఇన్‌చార్జ్‌ల నియామకం..

ఈ నెల 10న పోచంపాడులో నిర్వహించనున్న సీఎం సభ నిర్వహణ కమిటీలకు ఇన్‌చార్జ్‌లను నియమించామని తెలిపారు. నిజామాబాద్‌కు ప్రశాంత్‌రెడ్డి, కామారెడ్డిలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గంప గోవర్ధన్, పెద్దపల్లి, కరీంనగర్‌కు మంత్రి ఈటెల రాజేందర్, జగిత్యాలకు ఎంపీ కవిత, వరంగల్‌కు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, నల్లా రాజేశ్వర్‌రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. సీఎం సభ విజయవంతం కోసం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమెల్సీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్, ఎంపీపీ వాసాల రమేష్, కార్పొరేటర్ వై సునీల్‌రావు, బండారి వేణు, నాయకులు ఎడ్ల అశోక్, చీటి రామారవు, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు డెడ్ లైన్...

● బాధితులను ఆదుకోకపోతే నేరెళ్లను ముట్టడిస్తాం

● ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే..

● టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

సిరిసిల్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టులోగా బాధిత కుటుంబాలను ఆదుకోకపోతే అన్ని పక్షాలతో కలిసి నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇసుక క్వారీ కాంట్రాక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆయన బంధువులకే ఇచ్చారని ఆరోపించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన వారి కుటుంబాలను, పోలీసుల చర్యలకు దెబ్బల పాలై బెయిల్ నుంచి విడుదలై వేములవాడ ఆసుపతిల్రో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబసభ్యులను రేవంత్‌రెడ్డితో పాటు టీడీపీ బృందం పరామర్శించింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనను పట్టించుకోలేదంటే ప్రభుత్వానికి, ఇక్కడ ఎన్నికైన శాసనసభ్యుడు కేటీఆర్‌కు మనసు లేదన్న సంగతి తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులేనని అన్నారు. కేసీఆర్ బంధువులు రాజేందర్‌రావు, ప్రవీణ్‌రావు, రంగారావు, సంతోష్‌రావులకే కాంట్రాక్టర్‌లు ఇచ్చారని ఆరోపించారు. 'సంతోష్‌రావు కొదురుపాకకు చెందినవాడని, కేసీఆర్ నీడన ఉంటూ కొన్ని వందల కోట్లు సంపాదించుకుంటున్నాడని, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు క్వారీలు ఇచ్చాడని' తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎంపీ బాల్కసుమన్ ఆధారాలు ఉంటే బయటపెట్టు అంటున్నాడని.. గోల్డ్ మినరల్ అనే కంపెనీలో సంతోష్‌రావు, ప్రవీణ్‌రావు, శ్రీనివాస్‌రావు డైరెక్టర్లుగా ఉన్నారని అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని ప్రకటించారు. రాజేందర్‌రావు, రంగారావు కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చారని మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఇసుక ఎత్తే కాంట్రాక్ట్ ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టడానికి ముఖ్యమంత్రి కాంట్రాక్ట్‌లు ఇచ్చారని.. అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. గతంలో తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులో పెట్టి బొక్కలో వేస్తామని ముఖ్యమంత్రి పదే పదే అన్నారని, ఈ రోజు అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి బొక్కలో వేయమని సవాల్ చేశారు. కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి జైలులో పెట్టాలని అన్నారు. లేదంటే ఇసుక దోపిడీలో కేసీఆర్ బంధువులు, సడ్డకులు, కావాల్సిన వారు కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లేనని భావించాల్సి వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

ప్రభుత్వం.. లారీలను కాలిస్తే ఊరుకుంటామా అని అంటోందని.. ఆ మాటలు అన్న వారిని చెప్పు తీసుకొని కొట్టాలని అన్నారు. చెప్పుకు నూనే రాసి వీపు వాసే విధంగా వాయించాలని ప్రజలకు సూచించారు.. 'ఓరి సన్నాసి.. ప్రాణం లేని లారీని తగలబెడితే ఊరుకోక 8 మంది బిడ్డలను సంసారానికి పనికి రాకుండా కొడతారా' అని మండిపడ్డారు. మనుషలను చంపిన లారీ యజమానులను, కాంట్రాక్టర్‌లపై కేసులు పెట్టి బట్టలు ఊడతీసి కొట్టాల్సింది పోయి అమాయకులను కిడ్నీలు పాడయ్యేలా కొట్టడం నీకు ధర్మమా అని ప్రశ్నించారు. ప్రాణంలేని ఇసుక లారీలకు ఉన్న విలువ ఆడబిడ్డల భర్తలకు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో.. 'ఆనాడు ఆనా కొడుకు లేడు.. ఈనాడు ఉద్యమంలో ఈనా కొడుకులు లేరని' అంటున్నాడని.. కానీ ఓట్లు వేసిన ప్రజలు సచ్చిపోతే నీ కొడుకు ఎందుకు పలకరించడానికి రాలేదని ప్రశ్నించారు. ఆనా కొడుకు ఇక్కడికి రావాల్సిన బాధ్యత లేదా అని ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వస్తే గుండెల్లో పెట్టుకొని మూడుసార్లు గెలిపించారని మంత్రిగా నీ కొడుకు కులుకుతున్నాడంటే ఈ పేదలు వేసిన ఓట్లేనని అన్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో హీరోయిన్‌కు జ్వరం వచ్చిన ఉరికి ఉరికి పరామర్శిస్తావ్ కదా పేదోళ్ల భర్తలు చనిపోతే కేటీఆర్ పలకరించే పాపానా పోలేదని విమర్శించారు. దళితులను కొట్టిన ఎస్పీ, అధికారులను సస్పెండ్ చేయాలని అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.

ఇసుక వల్ల వెయ్యి కోట్ల ఆదాయం వస్తుందంటున్న కేసీఆర్ చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షలు, దెబ్బలు తిన్న వారికి రూ. 5 లక్షలు చెల్లించాలని, వెయ్యి కోట్ల ఆదాయంలో కోటి రూపాయలు లెక్క కాదన్నారు. ఎవరూ పట్టించుకోరని.. ఆందోళన చెందవద్దని పేద బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. ఆగస్టు 15లోగా పేదలను కేటీఆర్ పరామర్శించి అక్రమ కేసులు ఎత్తివే యకుంటే ఆ తర్వాత అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కేసీఆర్‌కు పరామర్శించే సమయం లేకపోతే 108 వాహనంలో బాధితులను పిలిపించు కొని ప్రగతి పైరవీ భవన్‌లో న్యాయం చేయాలని అన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎల్ రమణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, టీడీపీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి జనం సిద్ధం కావాలి

● పాలకులకు బాధిత కుటుంబాల ఉసురు తగులుతుంది

● ఎస్పీని సస్పెండ్ చేయాలి

● టీడీపీ నేత మోత్కుపల్లి నర్సింహులు

వేములవాడ : రాక్షస రాజ్యంలో హింసకు వ్యతిరేకంగా పోరాటానికి జనం సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. నేరెళ్ల బాధితులను రేవంత్‌రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం వేములవాడలో పరామర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ ఐదు నిమిషాలు మనిషిగా ఆలోచించాలన్నారు. ఇసుక మాఫియా చేతుల్లో తెలంగాణ కోసం పోరాడిన దళిత, బలహీన వర్గాల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యమా పేద ప్రజల ప్రాణాలు ముఖ్యమా అన్నది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని, ఈ రాక్షస హింసకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కింద పడి ఇప్పటికి 22 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాణాలు పోయాయన్న బాధలో ఉన్న వారిని పోలీసులు ఇంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన సంఘటనను తన 30 ఏళ్ల ప్రజాజీవితంలో ఎన్నడూ చూడలేదని, రాక్షసుడైన ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల ఉసురు కేసీఆర్ కుటుంబానికి తప్పకుండా తగులుతుందన్నారు. అధికార మదంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, నిజాం కాలంలోనూ ఇంతటి దుస్థితి లేదన్నారు. ఆగస్టు 15లోగా బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, సీఎం స్వయంగా బాధితులను పరామర్శించాలన్నారు. లేకుంటే అన్ని పార్టీలతో కలిసి సిరిసిల్ల గడ్డపై ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, విజరమణారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

ఉమ్మడి జిల్లా జూనియర్ అథ్లెటిక్స్

ఎంపిక పోటీలకు విశేష స్పందన

సుమారు 450 మంది బాల బాలికలు హాజరు



పరుగు పందెంలో పాల్గొన్న బాలికలు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంతో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల, రుక్మాపూర్, ఎన్టీపీసీ, ధర్మారం, పెగడపల్లి, చిగురుమామిడి, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, గట్టుబూతూర్ తదితర ప్రాంతాల నుంచి సుమారు 450 మంది బాల బాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అండర్ 14, 16, 18, 20 వయస్సు విభాగాలలో బాల బాలికలకు వేరు వేరుగా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన బాల బాలికలను ఈ నెల 12, 13 తేదీల్లో హైదబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ పోటీల నిర్వహణలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి బి రాజగోపాలచారి, సంయుక్త కార్యదర్శి కడారి రవి, వ్యాయామ ఉపాధ్యాయులు కె సమ్మయ్య, శేఖర్, అంజి, జావిద్, గట్టయ్య, హన్మంతు, డాక్టర్ ఇజాజ్ అహ్మద్, లాజరసు, హరికిషన్, ఎస్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నృసింహుని సన్నిధిలో ప్రముఖుల పూజలు



కరీంనగర్ జడ్పీ సీఈవో పద్మజారాణి దంపతులకు ప్రసాదాలు అందిస్తున్న చైర్మన్

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కరీంనగర్ జడ్పీ సీఈవో పద్మజారాణి దంపతులు, మైనర్ ఇరిగేషన్ సీఈ శ్యాంసుందర్ శుక్రవారం ఉదయం వేర్వేరుగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన వారికి అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుడు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య అర్చకులు వారిని ఆశీర్వ దించారు. అలాగే దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి వారికి స్వామి శేష వస్త్రాలు, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు.

ఆలయంలో భక్తుల రద్దీ


ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణ శుక్రవారం కావడంతో ఉదయం నుంచి గోదావరి నదిలో స్నానాలు చేసిన భక్తులు ఆలయానికి చేరుకుని క్యూలైన్ ద్వారా లోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.



మైనర్ ఇరిగేషన్ సీఈ శ్యాంసుందర్‌కు స్వామి శేష వస్త్రం కప్పుతున్న చైర్మన్



దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్

SUPER HIT నేడే చూడండి



PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్

అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కేసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

Cinemax AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI 10.50,1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ – వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక


రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్

నేడే చూడండి




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45
PVR - మాదాపూర్ 4.10,10.30
PVR - బంజారాహిల్స్ 10.15,7.55
PVR - పంజాగుట్ట 11.00,7.25
PVR - కూకట్‌పల్లి 12.40,7.15
INOX - బంజారాహిల్స్ 1.30,7.40
INOX - కాచిగూడ 1.00, 7.10
Cinemax AMEERPET - అమీర్‌పేట్ 10.45,10.50
Cinemax SHAMEERPET - శామీర్‌పేట్ 4.50
Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30
Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35
Cinépolis అత్తాపూర్ 2.10,10.30
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40
Cine Planet - కొంపల్లి 10.45,7.40
దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 10.50,7.40
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
ASIAN - అత్తాపూర్ 10.50,4.30
ASIAN RADHIKA - కాప్రా 10.50,4.40
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.15
MULTIPLEX - ఎల్.బి.నగర్ 2.10.,7.45
ASIAN షా - చింతల్ 11.15,6.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
శ్రీనివాస - మహబూబాబాద్

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemax లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



శాంతి

70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemax లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

గిన్నిస్ రికార్డు కోసం పారమిత ప్రయత్నం



శాస్త్రవేత్తల వేషాధారణలో విద్యార్థులు

కొత్తపల్లి: మండలంలోని పద్మనగర్ గ్రామంలోని పారమిత పాఠశాలలో విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధా రణలో 12 నిమిషాలు సమూహంగా ఏర్పడి గిన్నిస్ ప్రపంచ రికార్డు స్థానం కోసం ప్రయత్నించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో 879మంది విద్యార్థులు శాస్త్ర వేత్తల వేషాధారణలో సమూహంగా ఏర్పడ్డారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు, 22 మంది పరిశీలకులు పరిశీలించి నివేదికను ప్రపంచ రికార్డుకు కమిటీకి పంపించినట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్‌రావు తెలిపారు. గత నెల 27వ తేదీన 900మంది విద్యార్థులు తమ సామర్థ్యాలను ఉపయోగించి గణిత, భౌతిక, రసాయణ, జీవ శాస్త్రల నమూనాలు తయారు చేసి ప్రదర్శించారని తెలిపారు. డైరెక్టర్ అనూకర్ రావు, రాకేష్, ప్రసాద్ , రశ్మిత, సిజియం వినోద్ , పియుయం ప్రసాద్, కో ఆర్డినేటర్ బాలాజి కార్య క్రమ రూప కర్త జయకుమార్‌ను అభినందించారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

కరీంనగర్ రూరల్: మండలంలోని నగునూర్ గ్రామంలోని శ్రీదుర్గా భవాని ఆలయంలో శుక్రవారం వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలను నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మ వారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. అనంతరం మహిళ లు పెద్ద ఎత్తున పాల్గొన్న వరల క్ష్మి వ్రతాలతో పాటు కుంకుమార్చనలు నిర్వహించి మహా హరతిని నిర్వహించారు. శ్రావణ శుక్రవారంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.

ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లాకు ఘన సన్మానం

కరీంనగర్ టౌన్: హజ్‌యాత్రకు వెళ్తున్న రాష్ట్రీయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లాను నగరంలోని మానేరు గార్డెన్స్‌లో శుక్రవారం ఆర్‌యుపీపీ, మేవా జిల్లాశాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌యూపీపీ అధ్యక్ష, కార్యదర్శులు పిన్నింటి బాల్‌రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, మెవా అధ్యక్ష, కార్యదర్శులు హఫీజ్ సిద్ధిఖీ, అబ్దుల్ జమీల్, ఆయా సంఘాల బాధ్యులు మధుసూధన్‌రెడ్డి, బిక్షపతి, ఉమర్ అలీ, హఫీజ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి'

టవర్‌సర్కిల్: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 55 సంవత్సరాలు పైబడిన కార్మికు లకు నెలకు 3 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయలో నిర్వహించిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మూడో మహాసభలో ఆయన మాట్లాడారు.

అల్ఫోర్స్‌లో శ్రావణ సందడి, వరలక్ష్మి పూజ



అమ్మవార్ల వేషధారణలో చిన్నారులు

కొత్తపల్లి: మండలంలోని అల్ఫోర్స్ ఇ టెక్నో, అల్ఫోర్స్ సీబీఎస్ఈ స్కూళ్లల్లో సంయుక్తంగా శుక్రవారం శ్రావణ , వరలక్ష్మీ పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ పాఠశాలల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి మాట్లాడారు. శ్రావణ మాసంలోని రెండో శుక్రవారం అత్యంత విశిష్టమైనదని దీనినే వరలక్ష్మీ శుక్రవారం అని పిలుస్తారని తెలిపారు. ఈ పుణ్యమైన రోజున ప్రత్యేకంగా మహిళలు పూజ కార్యక్రమాలు నిర్వహించి సాయంకాలం సమయాన ఇంటి పడుచులకు గౌరవిస్తూ గతిన మర్యాదలు వాయినాలను ఇస్తారని తెలిపారు. అమ్మవారికి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమారు 3వందల మందికి పైగా విద్యార్థులు అమ్మవార్ల వేషాధారణలో పాఠశాలలో కనువిందు చేశారు. వరలక్ష్మి వైభవాన్ని నాటిక ఆకట్టుకుంది. ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లూమింగ్‌లో ప్రెషర్స్‌డే వేడుకలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థినిలు

కొత్తపల్లి: మండలంలోని సీతరాంపూర్ గ్రామంలో బ్లూమింగ్ వొకేషనల్ కళాశాలలో శుక్రవారం ప్రెషర్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ హజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డు కాదని, వృత్తి విద్య ద్వారా విద్యార్థులు ఉద్యోగాల్లో రానించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని కపాడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు పలు ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పొన్నం అనిల్ గౌడ్, రమేష్‌రెడ్డి, ఫరీద్ , కరస్పాండెంట్ యంఎ ఖుద్దూస్, మైనార్టి సెల్ జిల్లా అధ్యక్షుడు శుక్రోద్దీన్, మైఖేల్, శ్రీనివాస్, యండి అజీద్, రామడుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో కార్జ్ ఎక్స్‌ప్రెస్ ప్రాంచైజీ



వీల్ అలైమెంట్ షాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలో కార్జ్ ఎక్స్‌ప్రెస్ సంబంధించిన ప్రాంచైజీని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం ప్రారంభించారు. దేశంలోనే పేరొందిన కార్జ్ ఎక్స్‌ప్రెస్ తెలంగాణలో హైదరాబాద్ తరువాత కరీంనగర్‌లో ప్రారంభించడం అభినందనీయమన్నారు. మరిన్ని సెంటర్‌లు కూడా ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్గుతుందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ దోనె పుడి వేణు మాట్లాడారు. తమ సంస్థలో వీల్ అలైన్ మెంట్, వీల్ బ్యాలన్సింగ్, కార్ వాష్, జనరల్ చెకప్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, ఎంపీపీ వాసాల రమేస్, మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు శ్రీకాంత్, సునీల్ రావు, సర్పంచ్ నందెల్లి పద్మ ప్రకాష్, శ్రీమారుతి మోటర్స్ రిపేర్ సెంటర్ నిర్వహకులు అభినందన్, అభిలాషప్, భక్త వసత్సలం సురేష్‌బాబు, సత్యనారాయణ, నాయకులు పొన్నం అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్



శివ	గౌతమ్‌నంద
వెంకటేశ్వర	నిన్నుకోరి
రాజాడీలక్స్	దర్శకుడు
సాయికృష్ణ	గౌతమ్‌నంద
తీరందాజ్	ఫిదా
శ్రీ తిరుమల	నక్షత్రం
మమత	ముబారాక్ ఆన్ (హి)

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1: ఫిదా: 11ఉ, 2మ, 7.35రా, 10.25రా, జాబ్‌హ్రిమెట్ సెజా (హి): 4.30సా,

స్క్రీన్-2: నక్షత్రం (తె): 11ఉ, 7.15రా, దర్శకుడు (తె): 2.05మ, 4.40సా, జాబ్‌హ్రిమెట్ సెజా(హి): 10.30రా,

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	70.00	79.00
విత్‌స్కిన్	110.00	115.00
స్కిన్‌లెస్	140.00	150.00
బోన్‌లెస్	260.00	300.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

బులియన్



బంగారం	
(24క్యారెట్లు):	29,900
(22క్యారెట్లు):	27,390
వెండి(కిలో) :	40,550

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	60.00
బీరకాయలు	50.00
కాకరకాయలు	50.00
ఉల్లి(తెల్లది)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	30.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	40.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	70.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

● ఇంటింటా 'కప్పతల్లి'కి జలాభిషేకం

● డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు


కప్పతల్లి ఆడుతున్న గ్రామస్థులు

గంగాధర: వరుణుడి కరుణ కోసం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శుక్రవారం కప్పతల్లి ఆట ఆడారు. కమ్ముకుంటున్న కారు మబ్బులే తప్ప వర్షాల జాడలేక తల్లడిల్లుతున్న గ్రామస్థులు రోకలికి గుడ్డలో కప్పను కట్టి భుజాన పెట్టుకుని గ్రామంలో ఇంటింటా తిరిగారు. గ్రామసులు కప్పతల్లిపై బిందెలతో జలాభిషేకం చేశారు. వర్షాలు కురవాలని వరుణుడిని వేడుకుంటూ కప్పతల్లిపై, కప్పతల్లి రోకలిని భుజాన ఎత్తుకున్న బాలురపై జలాభిషేకం చేస్తూ గ్రామంలో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండేలా చూడాలని వేడుకుంటూ కప్పతల్లి ఆడారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ


దుస్తులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

చొప్పదండి: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి సాయి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు, వస్తువులను పంపిణీ చేశారు. శుక్రవారం కేంద్రంలో లయన్స్ క్లబ్ సభ్యులు పిల్లలకు దుస్తులు, పండ్లు, గ్లాసులు, ప్లేట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పచ్చునూరి తిరుపతి, కార్యదర్శి వల్లాల జగన్, కోశాధికారి తొడుపునూరి లక్ష్మయ్య, పెద్ది లక్ష్మికాంతం, వల్లాల కృష్ణహరి, కొల్లూరి ఆనందం, కొల్లూరి జితేందర్, అంగన్‌వాడీ టీచర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులను పరామర్శించేందుకు తరలిన టీడీపీ బృందం


నేరెళ్లకు వెళ్తున్న టీడీపీ బృందం

రామడుగు: నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి రామడుగు మండల టీడీపీ బృందం తరలి వెళ్లింది. రామడుగు నుంచి మండల అధ్యక్షుడు అమిరిసెట్టి సుధాకర్ నేతృత్వంలో పలువురు నాయకులు వేములవాడలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి ఓదార్చారు. నాయకులు బండ అజయ్‌రెడ్డి, కోరె గట్టయ్య, నేరెళ్ల వెంకటేశం, లంక కొండయ్య, కమలాకర్, ఖాసీం షరీఫ్ తదితరులు వేములవాడకు వెళ్లిన వారిలో ఉన్నారు.

'మొక్కల సంరక్షణ బాధ్యతను చేపట్టాలి'


మోడల్‌స్కూల్‌లో మొక్కలకు పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎస్ఐ

రామడుగు: హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను అందరూ చేపట్టాలని ఎంపీడీవో రాధారాణి అన్నారు.. రామడుగు మోడల్ స్కూల్‌లో హరితహారంలో నాటిన మొక్కలను ఎస్ఐ నరేష్‌రెడ్డితో కలిసి పరిశీలించి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు


అల్ఫోర్స్ హైస్కూల్‌లో వరలక్ష్మిపూజ

రామడుగు: శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో సందడి నెలకొంది. దేవాలయాలు వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని మహిళలతో కిక్కిరిసి పోయాయి. మండలంలోని గోపాల్‌రావుపేటలో వేంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు అల్ఫోర్స్ హైస్కూల్‌లో వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అలాగే వివిధ గ్రామాల్లో దేవాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిపై ఛీటింగ్ కేసు

గంగాధర: టీఆర్ఎస్ పార్టీ గంగాధర మండలశాఖ అధ్యక్షుడు, లక్ష్మీదేవిపల్లి గ్రామస్థుడు గుజ్జుల బాపురెడ్డిపై అతని మరదలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఛీటింగ్ కేసు నమోదయింది. ఎస్సై స్వరూప్ రాజ్ శుక్రవారం తెలిపిన ప్రకారం.. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల బాపురెడ్డి నాగిరెడ్డిపూర్ శివారులోని సర్వే నెం. 92/బి, 92/ఆ లలో ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమిని ఆర్‌వోఆర్‌లో మార్చుకుని మోసపూరితంగా కాజేశాడని అతని తమ్ముడి భార్య పుష్పలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త గుజ్జుల మహేందర్‌రెడ్డి మరణంతో చిన్నారులైన తన కుమారులతో పుట్టెడు దుఃఖంలో తానుండగా, తన మామగారి వ్యవసాయ భూమిని, స్థిరాస్తులను బావ బాపురెడ్డి తప్పుడు రెవెన్యూ రికార్డులు సృష్టించి తన పేరిట చేసుకున్నాడని పుష్పలత ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు 420 ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ సెక్షన్ ప్రకారం ఛీటింగ్ కేసు నమోదు చేశారు. అయితే తప్పుడు రెవెన్యూ రికార్డులు సృష్టించి తన వాటాకు రావల్సిన భూమిని బాపురెడ్డి కాజేయడానికి సహకరించిన వీఆర్వో కూడా కారణమని ఫిర్యాదులో పేర్కొనడంతో అప్పటి వీఆర్వోపై కూడా కేసు నమోదు చేశారు.

పొన్నం దీక్ష రాజకీయ డ్రామా

● జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న రవీందర్‌రెడ్డి, నాయకులు

గణేశ్‌నగర్: మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కరీంనగర్ జిల్లాకు మెడికల్ కాలేజీ వద్దని గతంలో రద్దు చేస్తే అప్పుడు మాట్లాడని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఇప్పుడు దీక్ష అని రాజకీయ డ్రామా చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ తెలంగాణచౌక్‌లో 'పొన్నం దీక్ష ఒక రాజకీయ డ్రామా' పోస్టర్‌ను రవీందర్ రెడ్డితోపాటు బంజారాభేరి జిల్లా అధ్యక్షుడు బి తిరుపతినాయక్, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ మధుసూధన్‌రెడ్డి, ఎండి ఫహద్, నేతికుంట హరీష్, బండ వేణుయాదవ్, నర్సింహనాయక్, పెంచాల చేతన్, రాజశేఖర్, మణిదీప్, రమేశ్, శేఖర్‌బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

హఠయోగ ప్రదీపిక పుస్తక పరిచయ సభ

కరీంనగర్ కల్చరల్: సమైక్య సాహితీ ఆధ్వర్యంలో శుక్రవారం భగవతి పాఠశాలలో పీవీ నరసింహారావు లైఫ్‌టైమ్ అవార్డు గ్రహీత, యోగాచార్యుడు సంపత్‌కు మార్ అనువాద గ్రంథం హఠయోగ ప్రదీపిక పుస్తక పరిచయ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సినారె పురస్కార కమిటీ కన్వీనర్, బీజేపీ నేత డాక్టర్ ఎడవెల్లి విజయేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సాహితీ గౌతమి కార్యదర్శి, జాతీయ సాహిత్య పరిషత్ బాధ్యుడు గాజుల రవీందర్ పుస్తక పరిచయం చేశారు.

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, తెరసం అధ్యక్షుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ, ప్రముఖ వ్యాఖ్యాత కేఎస్ అనంతాచార్య, భగవతి విద్యాసంస్థల చైర్మన్ బి రమణారావు, రచయిత సంపత్‌కుమార్‌లు మాట్లాడారు. సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

గన్నవరం సదస్సుకు శ్రీనివాస్

చొప్పదండి: ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరంలో ఈ నెల 5న నిర్వహించే సదస్సుకు చొప్పదండికి చెందిన యువకవి ఛత్రపతి శ్రీనివాస్ ఎంపికయ్యాడు. రైతు జీవన విధానం సమగ్ర చరిత్ర అనే అంశంపై శ్రీనివాస్ పుస్తకం రాయగా సదస్సుకు ఆహ్వానించారు. పుస్తకాన్ని అక్కడే విడుదల చేయనున్నట్లు ఈ సందర్భంగా ఛత్రపతి తెలిపారు.

నేడు అబ్దుల్ కలాం విగ్రహ ఆవిష్కరణ

చొప్పదండి: చొప్పదండి జడ్పీ బాలుర పాఠశాలలో శనివారం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఆర్చిని ప్రారంభించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే బొడిగె శోభ హాజరవుతారని ఆయన తెలిపారు.

నేడు టీపీయూఎస్ ఆధ్వర్యంలో టీచర్లకు సన్మానం

గంగాధర: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గంగాధర మండల కేంద్రంలో శనివారం టీపీయూస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం మండలశాఖ అధ్యక్షుడు జారతి నర్సయ్య చెప్పారు. మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న అయిదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఘనంగా సన్మానం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

'స్కూల్ అసిస్టెంట్లను జిల్లా సైన్స్ అధికారిగా నియమించాలి'

కరీంనగర్ టౌన్: జిల్లా సైన్స్ అధికారి నియామకంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబటి వేణుకుమార్, వీరమల్ల వెంకటరమణరావులు కోరారు. శుక్రవారం వారు డీఈవో రాజీవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

శాతవాహన యూనివర్సిటీ: మెడికల్ ఇంజనీరింగ్ ఇతర ఫౌండేషన్ కోర్సులలో శిక్షణ కోసం ఆకాశ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ నిర్వహించే ఆకాశ్ నేషనల్ ట్యాలెంట్ హంట్ పరీక్ష (ఏఎన్‌టీహెచ్‌ఈ-2017)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. దేవేందర్ కుమార్ తెలిపారు. 9, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షను అక్టోబర్ 29న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రూ. 300ల ప్రవేశ రుసుముతో అక్టోబర్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. సమావేశంలో అకాడమిక్ హెడ్ రాజశేఖర్, బ్రాంచి మేనేజర్ సార్థన్ జైన్ పాల్గొన్నారు.

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్


పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హోక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం




8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మోతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 కరీంనగర్
శనివారం ○ 5-8-2017



గణేశ్ నవరాత్రోత్సవాలకు

పకడ్బందీ ఏర్పాట్లు

● పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి



సమావేశానికి హాజరైన మతపెద్దలు
(ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం : శాంతియుత వాతావరణంలో గణేశ్ నవరాత్రోత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. అన్నివర్గాల ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ పోలీసులకు తమవంతు సహకారం అందజేయాలని కోరారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్లో పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి హిందూ మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా పోలీసుశాఖ చేసిన సూచనలు పాటించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా విగ్రహాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అర్ధరాత్రిలోగా నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేసేందుకు సహకరించాలని నిర్వాహకులను కోరారు. డీజేల వినియోగాన్ని నిషేధించామని తెలిపారు. మండపాల వద్ద బాక్స్‌టైపు స్పీకర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్‌లను వినియోగించాలని చెప్పారు. ఇతర మతాల విశ్వాసాలకు భంగం కలిగించే రీతిలో ఉండే గీతాలు, నినాదాలు చేయకూడదని తెలిపారు. మత విశ్వాసాలకు భంగం కలిగే రీతిలో ప్రచారాలు జరిగినట్లయితే ఉద్రేకాలకు లోనుకాకుండ వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఉత్సవాల ఊరేగింపుల్లో మారణాయుధాలు ధరించి పాల్గొనడం నిషేధమని తెలిపారు. బక్రీద్ పండుగ ముగిసేంత వరకు ఆవుల అమ్మకాలు జరుపకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోరక్షణ పేరిట చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ హిందూమతానికి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ వి తిరుపతి, సీఐలు తుల శ్రీనివాసరావు, మహేష్‌గౌడ్, విజయ్‌కుమార్, ఎస్‌బీఐ వెంకటరమణ, ఆర్ఐ గంగాధర్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్, హిందూవాహిణి, భజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్‌లకు చెందిన నాయకులు బండి సంజయ్, డాక్టర్ రమణాచారి, కొరివి వేణుగోపాల్, రాధాకృష్ణారెడ్డి, రుద్రోజు శ్రీనివాస్, ప్రదీప్ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

● మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు



మహాశక్తి ఆలయంలో మహిళల పూజలు

కరీంనగర్ కల్చరల్: గృహాలకు మామిడి, పూల తోరణాలు... ఆలయాల్లో ప్రత్యేక పూజలు... వ్రతాలు... వాయినాల మధ్య జిల్లా వ్యాప్తంగా మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు, పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తుల దైవ సందర్శనతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. సాయంత్రం వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చనలు, అమ్మ వారి నామస్మరణలు, దీపకాంతులతో ప్రతి గృహం కళకళలాడింది. మహిళలు ఉప్పొంగిన భక్తి భావంతో పసుపు కుంకుమలు, పప్పు బెల్లాలు, ఫలతాంబూలాలు, వాయినాలుగా ఇచ్చుకొని ఆశీస్సులు పొందారు. ఆలయాల్లో అర్చనలు జరిపి ఒడి బియ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

● మహిళలతో పోటెత్తిన మహాశక్తి ఆలయం...

చైతన్యపురిలోని మహాశక్తి దేవాలయం మహిళలతో పోటెత్తింది. ఉదయం ముగ్గురు అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వివిధ ప్రాంతా ల నుంచి హాజరైన మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహింపజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు బండి సంజయ్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

● కనక దుర్గ ఆలయంలో..

వావిలాలపల్లి శ్రీహనుమత్ సహిత కనక దుర్గ ఆలయంలో అర్చ కుడు శేషం పార్థసారధి ఆధ్వర్యంలో శ్రీచక్రార్చన, కుంకుమార్చన ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

● హనుమాన్ సంతోషిమాత ఆలయంలో...

జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయంలో ఉదయం నుంచి భక్తుల సందడి నెలకొంది. మహిళలు బారులు తీరి అమ్మవారిని దర్శించి ఒడిబియ్యం, గాజులు, పసుపు కుంకుమలు , చీరలు సమర్పించారు. కార్యక్రమంలో ఈఓ నాగుల అనిల్‌కుమార్, అర్చకులు స్థానికులు పాల్గొన్నారు.

● వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో...

అశోక్‌నగర్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో పార్వెళ్ల ఫణిశర్మ మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టుమల్ల శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, బొల్లం శ్రీనివాస్, రాచమల్ల భద్రయ్య, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

● రామేశ్వరాలయంలో...

కమాన్ రోడ్‌లోని రామేశ్వరాలయంలో వురుమడ్ల శ్రీనివాస్‌శర్మ కుంకుమార్చనలు జరిపించారు. ఈ సందర్భంగా పర్వతవర్ధినీ అమ్మవారికి విశేషాలంకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర శర్మ, చల్ల మోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



మహాశక్తి ఆలయంలో భక్తుల సందడి



మంగళ హారతి స్వీకరిస్తున్న భక్తులు



వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు

శ్రావణ పౌర్ణమినాడు చంద్రగ్రహణం

● యజ్ఞోపవీత ధారణలు నిషిద్ధం ● రాఖీలు కట్టుకోవచ్చు ● ఆగస్టు 17 వరకే మంచి రోజులు

కరీంనగర్ కల్చరల్: శ్రావణమాసంలో వచ్చే శ్రావణ శుద్ధ పూర్ణిమ ఎంతో విశిష్టమయింది. అందరూ విధిగా యజ్ఞోపవీతాలు మార్చుకోవడం, ఉపాకర్మలు, మౌంజీ విసర్జనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కానీ సోమవారం వచ్చే శ్రావణ పౌర్ణిమ చంద్రగ్రహణంతో వస్తుంది. గ్రహణ సమయంలో యజ్ఞోపవీత ధారణలు, శుభకార్యాలు చేయరాదని శాస్త్రవచనం. ఇదే విషయమై సామాజిక మాధ్యమాల్లో గత వారం రోజుల నుంచి వరుస కథనాలు వస్తున్నాయి. నగరానికి చెందిన ప్రముఖ పండితులు గోవర్ధన రాఘవాచార్యులు, పురాణం మహేశ్వరశర్మ, మంగళంపల్లి వేణుగోపాలశర్మ, మంగళంపల్లి శ్రీనివాసశర్మ, తదితరులు ఆడియో, వీడియో సందేశాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. శుక్రవారం మంగళంపల్లి శ్రీనివాసశర్మ ప్రకటన ద్వారా పూర్తి వివరాలు వెల్లడించారు. ఉపాకర్మలు అంటే వైదికంగా అగ్నిహోత్రంతో సహా చేసే యజ్ఞోపవీత ధారణలు, నూతన వటువుల(బ్రహ్మాచారుల) మౌంజీ విసర్జనలు గ్రహణ సమయంలో చేయకూడదు. నిత్యకర్మల కోసం గ్రహణ వేధ కంటే ముందు లేదా తెల్లవారి మార్చుకున్నా మార్చుకోకపోయినా తిరిగి భాద్రపద శుద్ధ పౌర్ణిమ నాడు యజ్ఞోపవీతాలు తప్పకుండా మార్చుకోవాల్సి ఉంటుంది. సోమవారం రాత్రి 11 గంటలకు చంద్ర గ్రహణం ప్రారంభమవుతున్నందున గ్రహణ వేధ దృష్ట్యా పగలు 12 గంటలకే ఆలయాలు మూసివేస్తారు. రక్షాబంధనానికి ఎటువంటి ఆటంకం లేనందున మధ్యాహ్నం 12 గంటలలోపే రాఖీలు కట్టుకోవచ్చు. పగలు 3:30 గంటల వరకు భోజనాదులు పూర్తి చేసుకోవాలని పండితులు సూచిస్తున్నారు. శ్రవణానక్షత్రం, మకరరాశివారు గ్రహణాన్ని చూడకూడదని, గ్రహణ సమయంలో పవిత్ర నదీ స్నానాలు, జప అనుష్ఠానాలు, పూజలు జరుపుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. రాఖీలు మాత్రం ఎలాంటి అనుమానాలు లేకుండా కట్టుకోవచ్చని స్పష్టం చేశారు.

● ఈ నెల 17 వరకే శుభ ముహూర్తాలు...

ఈ మాసంలో 17వ తేదీ వరకే శుభముహూర్తాలుండగా అక్టోబర్ 13 నుంచి గురు, శుక్ర మూఢాలు ఆరంభమవుతున్నాయని శ్రీనివాసశర్మ తెలిపారు. నవంబర్, డిసెంబర్, ఫిబ్రవరి మాసాల్లో మూఢాలు ఉన్నందున ముహూర్తాలు లేవని తెలిపారు. తిరిగి మార్చి 3వ తేదీ 2018 నుంచి మంచి రోజులు ప్రారంభమవుతాయని, ఈ అంశాలను ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.